RNI NO. TELTEL/2022/83470 ●manasaksh.in

# మనసాక్షి

మీకోసం

తెలుగు దినపత్రిక

ఎడిటర్: మల్లె నాగిరెడ్డి



-2లో

## పశ్చిమాసియాలో మళ్లీ ఉద్రిక్తతలు

రెండు వాణిజ్య నౌకలపై ఇరాన్ సైన్యం కాల్పులు

## తెలంగాణలో పెరుగుతున్న ఉష్ణోగ్రతలు




-2లో

కెరిమెరిలో అత్యధికంగా 44.6 డిగ్రీల ఉష్ణోగ్రత

నిజామాబాద్ జిల్లా మెండోరాలో 44.5 డిగ్రీలు

ఏప్రిల్‌లో మరింత పెరిగే అవకాశం

నల్గొండ హైదరాబాద్ సంపుటి : 4. సంచిక :212 ఆదివారం 19 ఏప్రిల్ 2026 పేజీలు 8 వెల: రూ.1.00 epaper.manasakshi.in



మహిళా రిజర్వేషన్ల బిల్లుకు మద్దతు ఇవ్వకుండా ప్రతిపక్ష పార్టీలు పెద్ద తప్పు చేశాయని ప్రధాని మోదీ అన్నారు. ఇందుకు వారు భారీ మూల్యం చెల్లించుకుంటాయని వ్యాఖ్యానించారు. ఈ విషయాన్ని కప్పిపుచ్చుకోవడానికి సాకులు వెతుకుతున్నారని విమర్శించారు. ప్రతిపక్ష పార్టీలు మహిళలకు వ్యతిరేకమనే విషయాన్ని ప్రతి గ్రామానికి చేరేలా తెలియజేయాలని పిలుపునిచ్చారు. చట్టసభల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ 131వ రాజ్యాంగ సవరణ బిల్లును కేంద్ర ప్రభుత్వం శుక్రవారం లోక్‌సభలో ప్రవేశపెట్టిన సంగతి తెలిసిందే. అయితే, 298-230 ఓట్ల తేడాతో ఇది వీగిపోయింది.

-8లో


# మహిళల కలలను చిదిమేశారు

- విపక్షాలది 'భ్రూణ హత్య' పాతకం
- ఆ పాపానికి తగిన శిక్ష తప్పదు
- తీవ్రంగా ధ్వజమెత్తిన ప్రధాని మోదీ
- విపక్షాల కుట్రలకు మహిళలు భారీ మూల్యం చెల్లించారని ఆవేదన
- వారందరికీ క్షమాపణలు చెప్పిన ప్రధాని
- కాంగ్రెస్‌ది విభజించి పాలించు సిద్ధాంతం
- సంస్కరణలకు వారు వ్యతిరేకం
- జాతినుద్దేశించి ప్రసంగించిన మోదీ

**మహిళా బిల్లును అడ్డుకున్న పార్టీలకు బుద్ధి చెప్పండి**

**కోయంబత్తూరు సభలో ప్రధాని మోదీ పిలుపు**

మహిళా రిజర్వేషన్ బిల్లును గతంలో చాలాసార్లు అడ్డుకుంది. మహిళా బిల్లును అడ్డుకొని విపక్ష పార్టీలు నిజస్వరూపం చూపించాయి. కాంగ్రెస్ పార్టీ పరాన్న జీవిలా బతికేస్తోంది. స్థానిక పార్టీలపై ఆధారపడి ఆ పార్టీ జీవిస్తోంది. మహిళా బిల్లుపై అవే కుట్రలు, కుతంత్రాలు చేశారు. కాంగ్రెస్, తృణమూల్, సమాజ్‌వాదీ, డీఎంకేకు ప్రజలు బుద్ధి చెబుతారు. నారీశక్తి వందన్ అధినియం బిల్లు వ్యతిరేకులు తగిన మూల్యం చెల్లించుకుంటారు.డీలిమిటేషన్‌పై కాంగ్రెస్, దాని మిత్రపక్షాలు అసత్యాలు ప్రచారం చేశాయి. స్వార్థ రాజకీయాలతో ఆయా రాష్ట్రాల ప్రజలనూ మోసం చేస్తున్నాయి.



"రిజర్వేషన్లు తొలగించేందుకే బీజేపీ కుట్ర చేసిందని.. బీజేపీకి 400 సీట్లు వచ్చి ఉంటే రాజ్యాంగాన్ని మార్చేవారని తీవ్రంగా మండిపడ్డారు. విపక్షాలపై బురద జల్లేందుకు బీజేపీ ప్రయత్నిస్తోందని విమర్శించారు. 2023 మహిళా బిల్లును యథాతథంగా అమలు చేయాలని బీజేపీకి సూచించారు. అలా చేస్తే ఇండి కూటమి ఏకగ్రీవంగా మద్దతు ఇచ్చేందుకు సిద్ధమని ఆయన పేర్కొన్నారు. దక్షిణాది రాష్ట్రాలను ఒప్పించి తీసుకువచ్చే బాధ్యత తనదని ఈ సందర్భంగా రేవంత్ హామీ ఇచ్చారు. మహిళా రిజర్వేషన్లపై తమకు చిత్తశుద్ధి ఉందని, యూపీ ఎన్నికల్లోపు వాటిని అమలు చేయాలని ముఖ్యమంత్రి డిమాండ్ చేశారు. దీంతో ప్రజల్లో ఎవరికి మద్దతు ఉందో ప్రజాక్షేత్రంలోనే తేలుతుందని రేవంత్ రెడ్డి సవాల్ చేశారు. బిల్లును అడ్డుకోకుంటే డీలిమిటేషన్ పేరుతో దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం చేసేవారని ధ్వజమెత్తారు. నార్త్, సౌత్ మధ్య అంతరాలు పెట్టే విధానం ఇకనైనా మార్చుకో వాలని బీజేపీకి సీఎం రేవంత్ రెడ్డి హితవుపలికారు. ఇకపోతే బీజేపీతో పొత్తు పెట్టుకున్న పార్టీల మనగడ భవిష్యత్తులో కష్టంగా ఉంటుందని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హెచ్చరించారు. తెలుగుదేశం, చంద్రబాబు నాయుడు పరిస్థితి కూడా అలాగే అవుతుందని పేర్కొన్నారు.

# మహిళా రిజర్వేషన్‌లో చిత్తశుద్ధి లేదు

- బిల్లు ముసుగులో డీలిమిటేషన్ చట్టం
- దక్షిణాదిని దెబ్బతీసే కుట్రను అడ్డుకున్నాం
- చిత్తశుద్ధి ఉంటే కేవలం మహిళా బిల్లు తేవాలి
- అందుకు ఇండి కూటమి బేషరతుగా మద్దతు ఇస్తుంది
- బిజెపితో జతకట్టిన పార్టీలకు ఎదురుదెబ్బలు తప్పవు
- తెలుగు దేశం పార్టీకి కూడా ఆ ప్రమాదం ఉంది
- మీడియా సమావేశంలో సిఎం రేవంత్ రెడ్డి

**న్యూఢిల్లీ:** మహిళా బిల్లు పేరుతో డీలిమిటేషన్ బిల్లు తీసుకువచ్చారని కేంద్ర ప్రభుత్వంపై తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి విమర్శలు గుప్పించారు. మహిళా బిల్లు వీగిపోవడంతో ప్రతిపక్షాలపై అసత్య ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. దిల్లీలో ఆయన మీడియాతో మాట్లాడారు. మహిళల సంక్షేమానికి కాంగ్రెస్ పార్టీ చాలా చేసిందని పేర్కొన్నారు. మహిళా బిల్లు వీగిపోవడం.. భాజపా విధానాల ఓటమిగా భావించాలి. ఈ బిల్లుపై ప్రధాని మోదీకి నిజాయతీ లేదు. నిజాయతీగా మహిళా రిజర్వేషన్ బిల్లు తీసుకువస్తే.. పార్లమెంట్‌లో అందరూ మద్దతు తెలిపేవారని అన్నారు. అయితే మహిళా బిల్లు పేరుతో డీలిమిటేషన్ బిల్లు తీసుకువచ్చి దక్షిణాదికి అన్యాయం చేయాలని చూశారు. ప్రధాని మోదీ.. ఉత్తర, దక్షిణ భారత్ మధ్య అంతరాలు సృష్టించే విధానాన్ని విరమించుకోవాలన్నారు. మహిళా రిజర్వేషన్ల బిల్లుపై మాకు చిత్తశుద్ధి ఉంది. 2023 నాటి మహిళా బిల్లును పార్లమెంట్‌లో పెట్టాలి. ఆ బిల్లు పెడితే మద్దతు ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నాం. ఇందులోనూ ఎస్సీ, ఎస్టీ ఓబీసీ రిజర్వేషన్లు అమలు చేయాలి. మహిళా రిజర్వేషన్ల బిల్లు విషయంలో రాజకీయం చేయాల్సిన అవసరం లేదని సీఎం రేవంత్ అన్నారు. మహిళా రిజర్వేషన్ బిల్లును ప్రధాని నరేంద్ర మోదీ సర్కార్ నిజాయితీగా తీసుకురాలేదని రేవంత్ రెడ్డి అన్నారు. మూడు బిల్లుల పేరుతో డీలిమిటేషన్ అమలుకు కుట్ర చేశారని ఆరోపించారు. రాజ్యాంగాన్ని మార్చేందుకు బీజేపీ కుట్ర చేసిందని.. దక్షిణాదికి జరిగే అన్యాయాన్ని లోక్ సభ సాక్షిగా అడ్డుకున్నామని పేర్కొన్నారు. విపక్షాల ఐక్యతతో మోదీ సర్కార్ ఓడిపోయిందన్నారు. ఇది రాజకీయ ఓటమి కాదని, బీజేపీ విధానాల ఓటమి అంటూ వ్యాఖ్యానించారు. మహిళా రిజర్వేషన్ల బిల్లు ఇప్పటికే పాసైందని.. చిన్న సవరణలతో రిజర్వేషన్లు అమలు చేయవచ్చని రేవంత్ అన్నారు.

## మహిళా బిల్లు పేరుతో డీలిమిటేషన్ కుట్ర



- డీలిమిటేషన్‌తో తమిళనాడు ప్రాధాన్యం తగ్గింపు
- అందుకే రాజ్యాంగ సవరణ బిల్లును అడ్డుకున్నాం
- తమిళనాడు ఎన్నికల ప్రచారంలో రాహుల్

చెన్నై: మహిళా రిజర్వేషన్ సవరణ బిల్లు పార్లమెంటులో వీగిపోవడంపై కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ స్పందించారు. మహిళా రిజర్వేషన్ల వెనుక నియోజకవర్గాల పునర్విభజన దాగి ఉందని, రిజర్వేషన్ల పేరుతో పునర్విభజన బిల్లును ఆమోదించుకోవాలని కేంద్రం చూసిందని అన్నారు. ఈ డీలిమిటేషన్ బిల్లుతో తమిళనాడుకు ప్రాతినిధ్యం తగ్గిపోతుందని చెప్పారు. అందుకే దానిని అడ్డుకున్నామని అన్నారు. తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా తిరువళ్లూరు జిల్లా పొన్నేరిలో జరిగిన ర్యాలీలో రాహుల్ శనివారంనాడు పాల్గొన్నారు. తమిళ భాష, సంస్కృతిని దెబ్బతీసేందుకు ఆర్‌ఎస్ఎస్, బీజేపీ గత కొన్నేళ్లుగా ప్రయత్నిస్తున్నాయని రాహుల్ విమర్శించారు. తమిళనాడుతో తనకున్న అనుబంధాన్ని వివరిస్తూ 'చాలా ఏళ్లుగా తమిళనాడు ప్రజలతో నాకు అనుబంధం ఉంది. నేను తమిళనాడులో పుట్టలేదు. నా కుటుంబం కూడా తమిళనాడు నుంచి వచ్చినది కాదు. అయినప్పటికీ ఇది నా సొంతిల్లులా అనిపిస్తుంది. తమిళ భాష, సంస్కృతిపై ఆర్‌ఎస్ఎస్, బీజేపీ దాడికి ప్రయత్నిస్తున్నాయి.

# తెలంగాణ ఆత్మగౌరవం దెబ్బతీసిన తేజస్వీసూర్య

భారత్ - పాక్ విభజనతో తెలంగాణ ఏర్పాను పోల్చుతారా అంటూ మాజీ మంత్రి మండిపడ్డారు. ఇది తెలంగాణ ప్రజల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసిందన్నారు. పార్లమెంట్‌లో బిల్లు పాస్ అయి.. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు అయ్యిందని హరీశ్ రావు తెలిపారు. ఎంపీ తప్ప మాట్లాడితే.. క్షమాపణ చెప్పాల్సింది పోయి వెనుకేసుకుని వస్తున్నారని మండిపడ్డారు.

- పెదవి విప్పని తెలంగాణ బిజెపి, కాంగ్రెస్ ఎంపిలు
- ఈ వ్యవహారాన్ని ఇంతటితో వదిలే ప్రసక్తి లేదు
- రాబోయేది బిఆర్ఎస్ ప్రభుత్వమే అన్న హరీష్ రావు
- రాజకీయ పునరేకీకరణ ప్రారంభమయ్యిందన్న కెటిఆర్
- జగిత్యాలలో కెసిఆర్ ఆశీర్వాద సభ ఏర్పట్లు పరిశీలన



-2లో

**డీలిమిటేషన్‌కు మహిళా బిల్లు ముసుగు**

**దక్షిణాదిని దెబ్బతీసే కుట్ర విఫలం**

**బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్**

నియోజక వర్గాల పునర్విభజనకు 2011 జనాభా లెక్కలను పరిగణలోకి తీసుకున్నా, తాజా జనాభా గణనను ప్రాతిపదికగా తీసుకున్నా దక్షిణ భారతదేశం తీవ్రంగా నష్టపోతుందని కేటీఆర్ అన్నారు.

## మహిళా బిల్లును అడ్డుకోవడం దురదృష్టకరం



-2లో

సమాధానం చెప్పకోలేని స్థితిలో విపక్షాలు

కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి విమర్శలు



-2లో

## భూముల మార్కెట్ విలువ పెంచే ప్రతిపాదన

రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

# హెల్మెట్ పెట్టండి..ప్రాణాలు కాపాడుకోండి..!

**చింతపల్లి,ఏప్రిల్ 18,మన సాక్షి:**



రోడ్డు ప్రమాదాల నుండి రక్షణ పొందడానికి ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించి ప్రయాణం చేయాలని చింతపల్లి ఎస్ఐ ముత్యాల రామ్మూర్తి పేర్కొన్నారు. శనివారం చింతపల్లి మండల పరిధిలోని అనాజిపురం గ్రామంలో ఆ గ్రామ సర్పంచ్ బుష్పాక అనిత ఆధ్వర్యంలో గ్రామంలోని వాహనదారులకు హెల్మెట్లను అందజేశారు. ఈ సందర్భంగా ఎస్ఐ ముత్యాల రామ్మూర్తి ఆ గ్రామంలో వాహనదారులతో గ్రామ పంచాయతీ ఆవరణలో సమావేశం ఏర్పాటు చేసి ప్రతినిత్యం జరుగుతున్న రోడ్డు ప్రమాదాల విషయంపై గ్రామ ప్రజలకు అవగాహన కల్పించారు. ప్రతి ఒక్కరు రోడ్డు భద్రత నియమ నిబంధనలు పాటించి వాహనాలు నడపాలి సూచించారు. అదేవిధంగా లైసెన్స్ లేని చిన్నారులకు వాహనాలు ఇవ్వకూడదని పేర్కొన్నారు.ద

గ్రామంలో ఒక కమిటీని ఏర్పాటు చేసుకొని ప్రమాదాలను అరికట్టేందుకు ప్రతి ఒక్కరు ప్రతిజ్ఞ చేయాలన్నారు. అదేవిధంగా గ్రామంలో సీసీ కెమెరాలను కూడా ఏర్పాటు చేసినట్లయితే నేరాలను కూడా అరికట్టవచ్చునని సూచించారు. అదేవిధంగా గ్రామాల్లో ఎవరైనా పరిచయం లేని కొత్త వ్యక్తులు సంచరించినట్లయితే తమ సమాచారం అందించాలన్నారు. గ్రామ సర్పంచ్ వాహనదారులకు హెల్మెట్ అందించడం పట్ల వారికి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ వార్డు సభ్యులు, పోలీస్ సిబ్బంది, గ్రామ పెద్దలు ద్విచక్ర వాహనదారులు యువకులు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## రైతు సంఘం మహాసభలను జయప్రదం చేయండి

**పెన్‌పహాడ్, ఏప్రిల్ 18,మన సాక్షి:**



సూర్యాపేట జిల్లా రైతు సంఘం మూడో మహాసభలను జయప్రదం చేయాలని ఆ సంఘం పెన్ పహాడ్ మండల కార్యదర్శి వీరబోయిన రవి పిలుపునిచ్చారు.శనివారం దోస పహాడ్ గ్రామంలో నిర్వహించిన రైతు సంఘం గ్రామ కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వీరబోయిన రవి మాట్లాడుతూ రైతులకు గిట్టుబాటు ధర కల్పించడం, వ్యవసాయ పనిముట్లు, విత్తనాలపై సబ్సిడీలు అందించడం వంటి ప్రధాన సమస్యలపై చర్చించి, భవిష్యత్ కార్యాచరణను రూపొందించడమే ఈ మహాసభల ప్రధాన లక్ష్యం.జిల్లా వ్యాప్తంగా ఈ మహాసభలకు వివిధ గ్రామాల నుండి సుమారు 300 మంది ప్రతినిధులు,రైతులు హాజరుకానున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ అధ్యక్షులు కార్యదర్శి గోగుల సోమయ్య కొండేటి నాగరాజు. కమిటీ మధు లింగయ్య సైదులు సతీష్ సభ్యులు రైతు ప్రతినిధులు పాల్గొన్నారు.

## మంత్రి గడ్డం వివేక్‌ని కలిసిన కాట శ్రీనివాస్ గౌడ్



**పటాన్చెరు, ఏప్రిల్ 18,మన సాక్షి:**

తెలంగాణ సచివాలయంలో రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ,కర్మాగారాలు, గనులు మరియు భూగర్భ శాస్త్ర శాఖల మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి ని పటాన్‌చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కాట శ్రీనివాస్ గౌడ్ మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా పటాన్‌చెరు మండలానికి సంబంధించిన పలు అభివృద్ధి పనులు, అలాగే ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను మంత్రి దృష్టికి తీసుకువెళ్లారు. ముఖ్యంగా స్థానిక మౌలిక సదుపాయాల అభివృద్ధి మరియు ఇతర ప్రజా సమస్యలపై చర్చించారు. ఈ సమస్యల పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకుంటామని మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి హామీ ఇచ్చారు. ప్రజల అభివృద్ధి కోసం ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆయన స్పష్టం చేశారు.

# విపక్షాల ఐక్యతను బలోపేతం చేసిన మోడీ !

ప్రజాస్వామ్యంలో నిరంకుశం చేస్తామంటే కుదరదు. ప్రతి విషయంలోనూ అలాగే వ్యవహరిస్తున్న మోడీ, ఇప్పుడు 131వ రాజ్యాంగ సవరణ విషయంలోనూ అలాగే చేసారు. మహిళా బిల్లు సందర్భంగా సరిగ్గా అదే జరిగింది. బిజెపి నిరంకుశ విధానంపై ఓ రకంగా తిరుగుబాటుగానే భావించాలి. అలాగే విపక్షాలను ఐక్యం చేసిన ఘనత కూడా మోడీదనే చెప్పాలి. వారి ఓటు చెక్కుచెదరకుండా వేయగలిగారు. అలాగే వారంతా ఒక్కటిగా నిలబడేలా చేశారు. ఇది భవిష్యత్ రాజకీయాలకు కీలక మలుపుగా భావించాలి. అందుకే 131వ రాజ్యాంగ సవరణ వీగిపోయింది. ఇకపోతే మహిళా బిల్లు వేరు..డీ లిమిటేషన్ వేరు. 2023లోనే దీనిని ఆమోదించి, 2029 నుంచి అమల్లోకి తీసుకుని వస్తామని గతంలోనే చెప్పారు. అనూహ్యంగా ఇప్పుడు రెండూ కలగలిపి తీసుకుని రావడం ద్వారా బిజెపికి శృంగభంగం తప్పలేదు. నిజానికి ఈ బిల్లులను తీసుకుని వచ్చే ముందు అఖిలపక్షంలో చర్చించలేదు. విపక్షాలను విశ్వాసంలోకి తీసుకోలేదు. సొంతపార్టీలో చర్చించలేదు. ఎన్‌డిఎ పక్షాలతోనూ చర్చించలేదు. బహుశా మోడీ, అమిత్ షాలు మాత్రమే చర్చించుకుని ఈ సవరణ బిల్లుకు యత్నించి ఉంటారు. బహుశా వారు ఇలాంటి పరిణామం ఎదురవుతుందని కూడా ఊహించ ఉంటారు. దీనిని ఆసరాగా చేసుకుని విపక్షాలను ఎండగట్టాలన్న ఉద్దేశం కూడా ఇందులో దాగి ఉంటుంది. అయితే విపక్షాల ఐక్యత ఇప్పుడు మోడీకి సవాల్ కానుంది. మొన్న సార్వత్రిక ఎన్నికల్లో బిజెపి సంపూర్ణ మెజార్టీ కోల్పోయింది. కేవలం ఎన్‌డిఎ పక్షాల మద్దతుతో ప్రభుత్వం కొనసాగుతోంది. కనీసం ఎన్‌డిఎ పక్షాలతో అయినా మోడీ సమగ్రంగా చర్చించి ఉంటారని అనుకోవడానికి లేదు. ఒకప్పుడు బిజెపిలో మేధావి వర్గం ఉండేది. ఏదైనా సమస్యను ముందు పార్టీలో మేధావి వర్గంతో చర్చించేవారు. ఎత్తులు వేసేవారు. కానీ మోడీ వచ్చాక పెద్దలను దూరం పెట్టారు. ఇప్పుడు పెద్దా, చిన్నా అంతా ఆయనే. అందుకే మహిళా బిల్లు ముసుగులో డీలిమిటేషన్ తీసుకుని రావాలన్న ఎత్తుగడలను ప్రతిపక్షాలు ఉమ్మడి గా చిత్తుచేశాయి. మహిళా బిల్లును ఉన్నపళంగా అమలు చేయడానికి విపక్షాలు సిద్దంగా ఉన్నాయి. కానీ మోడీ ఎందుకనో అలా చేయకుండా మెలికి పెట్టారు. డీలిమిటేషన్ వల్ల కూడా సభ్యుల సంఖ్య పెరిగితే కూడా నష్టమే. 542 స్థానాలు ఉన్న లోక్‌సభ 600 వరకు పెరిగితే ఫర్వాలేదు. కానీ 816 లేదా 850కి పెంచాలన్న తీరు మాత్రం ఆమోదించదగ్గది కాదు. రాజకీయంగా పదవులు పెరిగితే దేశానికి నష్టమే తప్ప లాభం లేదు. పార్లమెంట్ ప్రత్యేక సమావేశాల్లో బిజెపి వ్యవహరించిన తీరు, దానిని తరిస్కరించిన వైనం బిజెపికి గుణపాఠం కావాలి. ఇప్పటికైనా మేల్కొని ప్రజాస్వామ్య బద్దంగా పాలన చేయకుంటే విపక్షాలు మరింత ఐక్యం అవుతాయని నిరూపించాయి. ఇప్పటికే సర్ ప్రక్రియ సెగరేపుతోంది. ఇప్పుడు 131 సవరణ తోడయ్యింది. ప్రజలు ఎప్పుడూ బిజెపి వెంటే ఉంటారని అనుకోవడానికి లేదు. తాజా 131 సవరణ ప్రతిపాదన దక్షిణాదిలో కూడా తీవ్ర చర్చకు దారితీసింది. తమకున్న అధికారం పోతోఉందని, తమ ప్రాతినిధ్యానికి విలువ ఉండదన్న భావనలో ఇక్కడి నేతలు వచ్చారు. అందుకే దక్షిణ్యాది నేతలు కేంద్ర ప్రభుత్వం హడావిడిగా తెచ్చిన నియోజకవర్గాల పునర్విభజన బిల్లుకు వ్యతిరేకంగా పోరాటం చేసారు. మోదీ సర్కారుకు ఓటమి రుచి చూపించారు. మహిళా రిజర్వేషన్ బిల్లును ముందుపెట్టి.. డీలిమిటేషన్ బిల్లును ఆమోదింపజేసుకోవాలన్న కేంద్ర ఎత్తుగడను లోక్‌సభలో శుక్రవారం మూకుమ్మడిగా తిప్పికొట్టడం వెనక ఈ ఐక్యత స్పష్టంగా కనిపించింది. మహిళా రిజర్వేషన్ చట్ట సవరణ బిల్లు సభలో వీగిపోయేలా చేయటంలో దక్షిణాది రాష్ట్రాల ఎంపీలు కూడా కీలకపాత్ర పోషించారు. ఆంధ్రప్రదేశ్‌లోని పార్టీలు మినహా తెలంగాణ, కేరళ, తమిళనాడు, కర్ణాటకలోని ఎన్డీయే యేతర పార్టీల ఎంపీలంతా ఈ బిల్లును మరో

ఆలోచనకు తావులేకుండా తిరస్కరించారు. తమిళనాడుకు చెందిన 38మంది, కేరళలోని 20 మంది, తెలంగాణలోని 9మంది, కర్ణాటకలోని 9 మంది ఎన్డీయే యేతర ఎంపీలు డీలిమిటేషన్ బిల్లును అడ్డుకోవటంలో కీలకపాత్ర పోషించారు. డీలిమిటేషన్ బిల్లును బహిరంగా తగులబెట్టి తమ నిరసన ఏ స్థాయిలో ఉంటుందో చూడాలని కేంద్రాన్ని తమిళనాడు సిఎం స్టాలిన్ సవాల్ చేశారు. పార్లమెంటులోనూ తమిళనాడు ఎంపీలు నల్ల దుస్తులు ధరించి బిల్లుకు వ్యతిరేకంగా బలంగా పోరాటం చేశారు. కొత్తగా జనాభా లెక్కలను సేకరించకుండానే మోదీ సర్కారు ఏకపక్షంగా, హడావిడిగా డీలిమిటేషన్‌కు పూనుకోవటంపై అందరిలోనూ అనుమానాలు బలపడ్డాయి. కేంద్రం దక్షిణాదికి ద్రోహం చేస్తోందని ఎలుగెత్తారు. తమ రాష్ట్రాల ప్రాతినిధ్యం లేకుండానే భవిష్యత్తులో ఉత్తరాది బలంతో కేంద్రంలో ప్రభుత్వం ఏర్పాటు జరిగేలా దక్షిణాది ప్రాతినిధ్యంతో పనిలేకుండా చేయటమే మోదీ సర్కారు అసలు లక్ష్యమని విమర్శలు గుప్పించారు. రాజ్యాంగాన్ని బలహీనపర్చి, దేశ ఎన్నికల ముఖచిత్రాన్నే మార్చేయాలని కేంద్రం కుట్ర చేస్తోందని కమ్యూనిస్టు పార్టీలు కూడా పోరాటం చేశాయి. అందుకే కసిగా ఉన్న స్టాలిన్ 'ఢిల్లీని తమిళనాడు ఓడించింది' అని ప్రకటించారు. ఈ క్రమంలో ఇప్పుడు బిజెపి పునరాలోచన చేయాలి. పెద్దలను, మేధావులను గౌరవించడం అలవాటు చేసుకవాలి. కీలకమైన ఇలాంటి సవరణల సందర్భంలో విపక్షాలను విశ్వాసంలోకి తీసుకోవాలి. డీలిమిటేషన్ కూడా లిమిట్ దాటకుండా సీట్లను కుదించాలి. అందరి ఆమోదంతో మళ్లీ బిల్లును ప్రవేశ పెట్టడం ద్వారా ముందుగా మహిళా బిల్లుకు ఆమోదం దక్కేలా చూడాలి. అప్పుడే పోయిన పరువు కొంతయినా దక్కుతుంది. అంతే తప్ప మహిళా బిల్లును వ్యతిరేకించారన్న ప్రచారం ఫలితం ఇవ్వదని గుర్తించాలి.

## ఘనంగా వివేకానంద హిందూ సమ్మేళనం

**కూకట్ పల్లి, ఏప్రిల్ 18,మన సాక్షి:**




వివేకానంద నగర్ డివిజన్ లో వివేకానంద హిందూ సమ్మేళనం వివేకానంద నగర్,ఏఎస్ రాజు నగర్,ఈనాడు కాలనీ సప్తగిరి కాలనీ వారి ఆధ్వర్యంలో శనివారం వివేకానంద నగర్ కమ్యూనిటీ హాల్ లో హిందూ సమ్మేళనం ఘనంగా జరిగాయి.ఈ సందర్భంగా హిందూ సమ్మేళనం అధ్యక్షులు జలంధర్ రావు మాట్లాడుతూ మన సంస్కృతి సనాతన ధర్మాన్ని మన విలువలను నిలబెట్టే మహా సమ్మేళనం మన హిందుత్వ మహిమాణిత్వాన్ని మహోన్నతమైన వైభవాన్ని చాటు చెబుదామని అన్నారు.ఈ కార్యక్రమంలో అధ్యక్షులు జలంధర్ రావు, ఉపాధ్యక్షులు శ్రీనివాసరావు, టి రమణ,కార్యదర్శి వాసుదేవ రావు, కోశాధికారి ప్రవీణ్, పి.కృష్ణారెడ్డి సభ్యులు ఎస్.వెంకట్రావు, బి. మల్లేశ్వరరావు, కే.రామ్మోహన్, సిహెచ్.కొండల రావు,వి. హనుమంతు,ఎస్. కృష్ణ,ఎం తిరుపతిరావు, ఎం.మనోహర్ గౌడ్, శేషశైలవాస, కిషోర్ కుమార్,నరసింహ, ప్రభాకర్, అభిలాష్, పద్మజ, స్వర్ణ, రాధిక, ఇందిరా,ఉష, కమిటీ సభ్యులు మహిళలు కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## ఎండల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**ఆమనగల్లు,ఏప్రిల్ 18,మన సాక్షి:**



ఎండ తీవ్రత అధికమవుతున్న తరుణంలో అవసరమైతే తప్ప బయటకు వెళ్ళవద్దని ఎండల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని స్థానిక ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి కోరారు. వడదెబ్బతో అస్వస్థతకు గురై అనేక రకాల ఆరోగ్య సమస్యలకు దారితీస్తుందని వివరించారు. పెరిగిన ఉష్ణోగ్రతలను దృష్టిలో పెట్టుకొని పంచాయతీరాజ్ శాఖ ద్వారా గ్రామాలల్లో చలివేంద్రాలు ఏర్పాటు చేయాలని ఆదేశాలు జారీ చేశామని వాటిని అమలు చేయాలని ఆదేశించారు.

## అయ్యప్ప స్వామి వార్షికోత్సవం

**పటాన్చెరు,ఏప్రిల్ 18,మన సాక్షి:**



పటాన్‌చెరు డివిజన్ పరిధిలోని శాంతినగర్ కాలనీలో శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయం 18వ వార్షికోత్సవ వేడుకలు అత్యంత భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామి వారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. వేడుకలో భాగంగా పటాన్‌చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కాట శ్రీనివాస్ గౌడ్ ఆలయానికి విచ్చేసి స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ నిర్వాహకులు ఆయనను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ శివానందం మాజీ కౌన్సిలర్ శశిధర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## మేడే ఉత్సవాలు జయప్రదం చేయండి

**నేరేడుచర్ల, ఏప్రిల్ 18, మన సాక్షి:**



మే ఒకటవ తేదీన జరిగే ప్రపంచ కార్మిక దినోత్సవం మేడేను జయప్రదం చేయాలని సిపిఐ రాష్ట్ర కమిటీ సభ్యుడు ధూళిపాళ ధనుంజయ నాయుడు విజ్ఞప్తి చేశారు.శనివారం సూర్యాపేట జిల్లా నేరేడుచర్ల మండల కేంద్రంలో సిపిఐ అనుబంధ ప్రజా సంఘాల ముఖ్యుల సమావేశాల్లో ఆయన మాట్లాడుతూ....శ్రమ దోపిడీకి వ్యతిరేకంగా ప్రపంచ వ్యాప్తంగా మే ఒకటవ తేదీ మేడే ఉత్సవాలను అంగరంగ వైభవంగా జరుపుకుంటారని ఎనిమిది గంటల పని విధానం కొరకు అమెరికా నగరంలో ప్రారంభమైన కార్మిక సమ్మె ప్రపంచ వ్యాప్తంగా విస్తరించి నాటి పాలకుల మెడలు ఉంచి ఎనిమిది గంటల పని దినాలు సాధించుకున్న గొప్ప రోజు మేడే అని ఆయన అన్నారు. ఈ సమావేశంలో మండల సిపిఐ కార్యదర్శి కత్తి శ్రీనివాసరెడ్డి, మహిళా సమాఖ్య జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ లక్ష్మి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి రావుల సత్యం ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు చిలకరాజు శ్రీను ఏఐవైఎఫ్ పట్టణ అధ్యక్షుడు పరికె భరత్ శీలం రాంబాబు ఉన్నారు.

# బయ్యారంలో గ్రీన్ స్టీల్ ప్లాంట్ ఏర్పాటు

**కుమారస్వామికి విజ్ఞప్తి చేసిన సిఎం రేవంత్**

**ప్రియాంకను కలిసి బిల్లును ఓడించినందుకు అభినందనలు**

న్యూఢిల్లీ: కేంద్ర మంత్రులు కుమారస్వామి, శ్రీనివాసవర్మను సీఎం రేవంత్‌రెడ్డి కలిశారు. బయ్యారంలో గ్రీన్ స్టీల్ ప్లాంట్‌ను ఏర్పాటు చేయాలని కుమారస్వామికి విజ్ఞప్తి చేశారు. దీని ద్వారా ఉక్కు కొరత తగ్గడంతోపాటు.. పర్యావరణానికి మేలు జరుగుతుందని తెలిపారు. తెలంగాణ రైజింగ్ 2047 విజన్‌లో భాగంగా రూపొందించిన పారిశ్రామిక ప్రతిపాదనలను సీఎం వివరించారు. పాత వాహనాల స్క్రాప్‌ను రీసైక్లింగ్ చేసే పరిశ్రమను ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈవీ బ్యాటరీల తయారీ కేంద్రం ఏర్పాటు చేయాలని కోరారు. హైదరాబాద్‌ను కాలుష్యం లేని నగరంగా మార్చేందుకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఢిల్లీలో బిజీబిజీగా ఉన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి.. కేంద్ర ఉక్కు శాఖ మంత్రి హెచ్.డి. కుమారస్వామితో సమావేశమయ్యారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా బయ్యారంలో గ్రీన్ స్టీల్ ప్లాంట్ నెలకొల్పాలని విజ్ఞప్తి చేశారు. హైడ్రోజన్ టెక్నాలజీతో గ్రీన్ స్టీల్ క్లస్టర్ ఏర్పాటుకు ప్రతిపాదన చేశారు. పాత వాహనాల స్క్రాప్‌తో ఉక్కును రీసైక్లింగ్ చేసే పరిశ్రమను తెలంగాణలో ఏర్పాటు చేయాలని కోరారు. రాష్ట్ర పారిశ్రామిక విజన్ డాక్యుమెంట్‌ను కేంద్ర మంత్రికి సీఎం వివరించారు. ఎలక్ట్రిక్ వాహనాల వినియోగం పెరుగుతున్న దృష్ట్యా ఈవీ బ్యాటరీ తయారీ కేంద్రం ఏర్పాటుకు విన్నవించారు. ఆటో, రక్షణ రంగాల ఉత్పత్తులు, రోబోటిక్స్ తయారీకి ప్రత్యేక పార్కుల కోసం ప్రతిపాదించారు ముఖ్యమంత్రి. 2034 నాటికి హైదరాబాద్‌ను కాలుష్య రహిత నగరంగా మార్చేందుకు కేంద్రం సహకారం కోరారు. ఆధునిక పరిశ్రమలకు అనుగుణంగా జాతీయ స్థాయి స్కిల్ డెవలప్‌మెంట్ సంస్థలను హైదరాబాద్‌లో ఏర్పాటు చేయాలని కేంద్ర మంత్రి కుమార స్వామికి సీఎం రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. అలాగే వయనాడ్ ఎంపీ, కాంగ్రెస్ నేత ప్రియాంక గాంధీతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శనివారం ఉదయం సమావేశమయ్యారు. 131వ రాజ్యాంగ సవరణ బిల్లును ఓడించినందుకు ప్రియాంకకు సీఎం ధన్యవాదాలు తెలిపారు. మహిళా రిజర్వేషన్ బిల్లు వెనుక ఉన్న అసలు విషయాలను ప్రియాంక గాంధీ బయటపెట్టారని ముఖ్యమంత్రి అన్నారు. తెలంగాణ ప్రజల తరఫున రాహుల్ గాంధీ, మల్లికార్జున ఖర్గేకు ధన్యవాదాలు తెలియజేశారు.

## కీతావారిగూడెం శివాలయంలో చండీ హోమం

**గరిడేపల్లి,ఏప్రిల్ 18,మన సాక్షి:**



కీతావారిగూడెం నందలి శ్రీపార్వతీ సమేత రామలింగేశ్వర స్వామి వారి దేవాలయం నందు శ్రీ పార్వతి సమేత రామలింగేశ్వర స్వామి వారి అమ్మవారి అనుగ్రహం కోరి, గ్రామం, రాష్ట్రం, దేశం సస్యశ్యామలంగా ఉండాలని, పాడిపంటలతో తులతూగాలని, ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని సంకల్పిస్తూ నవచండి9సార్లు చండీ సప్తశతి పారాయణం ఒకసారి హోమం హోమమును శనివారం రోజున నిర్వహించడం జరిగినది . మూడు రోజుల పాటు వేద పండితులచేత చండీ సప్తశతి పారాయణం నిర్వహించడం జరిగినది.ఉదయం స్వామి వారికి మహన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం నిర్వహించడం జరిగినది.ఇట్టి కార్యక్రమలో దేవాలయం కమిటీ సభ్యులు చుట్టు పక్కల ప్రాంతాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో తరలించి చండీ హోమంలో పాల్గొని స్వామివారి దర్శనం చేసుకోన్నారు.

## తెలుగు రాష్ట్రాల నేతలకు కేంద్రమంత్రి అల్పాహార విందు

న్యూఢిల్లీ తెలుగు రాష్ట్రాల నేతలకు ఆంధ్ర నుంచి కేంద్రమంత్రిగా ఉన్న భూపతిరాజు శ్రీనివాస వర్మ ఆతిథ్యం ఇచ్చారు. శనివారం ఉదయం తెలుగు రాష్ట్రాల నేతలకు కేంద్ర మంత్రి అల్పాహార విందు ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈ అల్పాహార విందులో ఎటువంటి రాజకీయ కోణం లేదని స్పష్టం చేశారు. డిసెంబర్ 9 నాటికి హైదరాబాద్ క్లీన్ అండ్ గ్రీన్‌గా ఉండాలని ఈవీ బస్సులు ఇవ్వాలని రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారని తెలిపారు. ఎలక్ట్రిక్ బస్సుల కేటాయింపులు చేశామని.. త్వరలో అందజేస్తామని చెప్పారు. మహిళా రిజర్వేషన్ 2029 నుంచి అమలు చేసేందుకు ఒక ప్రయత్నం చేశామని.. కానీ విపక్షాలు వ్యతిరేకించాయన్నారు. 2029 నుంచే మహిళా రిజర్వేషన్ అమలు కావాలని ఆశిద్దామని కేంద్ర మంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ వెల్లడించారు. అల్పాహార విందుకు కేంద్ర మంత్రులు రామ్మోహన్ నాయుడు, కుమారస్వామి, పెమ్మసాని చంద్రశేఖర్, టీడీపీ ఎంపీలు, తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి, తెలంగాణ బీజేపీ ఎంపీ లక్ష్మణ్ హాజరయ్యారు.

## స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర లక్ష్యంగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలి




రామసముద్రం,ఏప్రిల్ 18,మన సాక్షి:

ప్రతి వర్షం నీటి బొట్టును సంరక్షించుకుంటేనే జల భద్రత లభిస్తుందని తెదేపా నియోజకవర్గ ఇన్చార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు అన్నారు.శనివారం నందలూరులో స్వర్ణాంధ్ర- స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా ఏర్పాటుచేసిన సమావేశంలో నందలూరు కన్యకచెరువు వద్ద రైతులతో కలిసి మాట్లాడారు.మన ఊరిని మనమే బాగుపరచుకోవాలని చమర్తి జగన్ మోహన్ రాజు సూచించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏప్రిల్ పూర్తి అవుతున్న నందలూరు చెరువులో నీరు ఉన్నాయంటే ముందు జాగ్రత్తలు తీసుకోవడమేనన్నారు.గత ఏడాది చివర్లో వర్షం నీటిని నిలవలను ఇరిగేషన్ శాఖ అధికారులు స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకుల సహకారంతో చెరువు నిండిందన్నారు.అదేవిధంగా ఆయన మాట్లాడుతూ దీనివల్ల 400 ఎకరాల భూములు సస్యశ్యామలం కావడమే కాకుండా ఈ జోన్ లో ప్రభుత్వానికి 150 కోట్ల ఆదాయం భూగర్భజల పెరగడం ద్వారా వచ్చిందన్నారు.భూగర్భ జలాలుపైనే ఉంటే విద్యుత్ ఆలవుతుందన్నారు. అనంతరం చమర్తి ప్రజలు రైతులతో జలభద్రత పై,స్వర్ణాంధ్ర- స్వచ్ఛాంధ్ర ప్రతిజ్ఞ చేయించారు.ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ శాఖ అధికారులు పంచాయతీ రాజ్ రెవెన్యూ ఉపాధి సిబ్బంది సచివాలయ సిబ్బంది చెరువు సంఘం చైర్మన్ తెలుగుదేశం పార్టీ ముఖ్య నాయకులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీ

ఆర్మూర్,ఏప్రిల్ 18,మన సాక్షి:



నందిపేట్ మండలంలోని వన్నెలకే గ్రామంలో ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి చేతుల మీదుగా కల్యాణ లక్ష్మి చెక్కులను లబ్ధిదారులకు అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాకేష్ రెడ్డి మాట్లాడుతూ ఆర్మూర్ నియోజకవర్గంలో ఏ సమస్య ఉన్నా ప్రజలు తన దృష్టికి తీసుకురావాలని,మధ్య దళారులతో మోసపోవద్దని, ప్రజల కష్ట,సుఖాలకు అండగా ఉంటానని అన్నారు .లబ్ధిదారులు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వాన్ని మెప్పించి, ఒప్పించి కళ్యాణ లక్ష్మి చెక్కులతో పాటు ఒక తులం బంగారం కూడా ఇప్పించమని ఎమ్మెల్యేను ప్రాధేయపడ్డారు.ఈ కార్యక్రమంలో బీజేపి గ్రామ అధ్యక్షులు రాయికంటి భరత్ రెడ్డి,బీజేపి కార్యకర్తలు, లబ్ధిదారులు,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## మార్కెట్లో మొక్కజొన్నలు కొనుగోలు చేయాలి

తుంగతుర్తి,ఏప్రిల్ 18, మన సాక్షి:



తుంగతుర్తి నియోజకవర్గం పరిధిలోని తిరుమలగిరి మండల కేంద్రంలో నీ మార్కెట్లో మొక్క జొన్నల ఐకెపి సెంటర్ నిర్వహించాలి అని సిపిఎం సీనియర్ నాయకులు కడెం లింగయ్య అన్నారు.ఈ సంవత్సరం మొక్కజొన్నలు పంట ఎక్కువ వేయడం వల్ల రైతులకు ఐకెపి సెంటర్ అందుబాటులో ఉండాలి ఐకెపి సెంటర్ నిర్వహించాలి తిరుమలగిరి మండల కేంద్రంలో మొక్కజొన్నల ఐకెపి సెంటర్ లేకపోవడం వల్ల మధ్య దళారీలు రైతులను మోసం చేస్తా ఉన్నారు ప్రభుత్వం మద్దతు ధర 2400 రూపాయలు ఉండగా ప్రైవేటు వ్యక్తులు 1700 నుండి 18 కొనుగోలు చేస్తున్నారు. దీనివల్ల అనేకమంది మొక్కజొన్న రైతులు నష్టపోయే ప్రమాదం ఉన్నది అందుకని రైతు సంఘం సిపిఎం పార్టీ దాని ప్రజా సంఘాలు తిరుమలగిరి మండల కేంద్రంలో మొక్కజొన్న ఐకేపీ సెంటర్ నిర్వహించినట్లయితే రైతుకు అందుబాటులో ఉంటున్నది ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర 2400 కనీసం గిట్టుబాటు ధర 3000 రూపాయలు ఇవ్వాలని సిపిఎం పార్టీ డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు కడెం లింగయ్య రై సంఘం మండల కార్యదర్శి కడారి లింగయ్య వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి చిత్తలూరు సోమయ్య జూపతి రాములు సత్తయ్య మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## ట్రాక్ మిషన్ బ్యాటరీలు చోరీ

గరిడేపల్లి,ఏప్రిల్ 18,మన సాక్షి:

మండలంలోని పరెడ్డిగూడెం గ్రామ శివారులో ట్రాక్ మిషన్ల బ్యాటరీలు చోరీకి గురైన ఘటన స్థానికంగా ఆందోళన కలిగించింది. మెగా కన్స్ట్రక్షన్స్, ఎం.వి.ఆర్ కన్స్ట్రక్షన్ ద్వారా ఎల్-9 సాగర్ కెనాల్ పనులు కొనసాగుతున్న ప్రాంతంలో సంఘటన చోటుచేసుకుంది. శుక్రవారం రాత్రి గుర్తు తెలియని దుండగులు అక్కడ నిలిపి ఉంచిన 70 ట్రాక్ మిషన్, 110 ట్రాక్ మిషన్లలోని బ్యాటరీలను దొంగలించారు. ఉదయం పనుల కోసం వచ్చిన సిబ్బంది మిషన్లలో బ్యాటరీలు కనిపించకపోవడంతో యాజమాన్యానికి సమాచారం అందించారు. ఈ ఘటనపై ఎంవీఆర్ యాజమాన్యం పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.

## విఘ్నేశ్వర ఆలయ నిర్మాణానికి రూ.1,50,000 విరాళం

పటాన్చెరు, ఏప్రిల్ 18,మన సాక్షి:



పటాన్చెరు నియోజకవర్గంలోని జిన్నారం మున్సిపాలిటీ పరిధిలోని సోలక్‌పల్లి గ్రామంలో నిర్మిస్తున్న శ్రీశ్రీ విఘ్నేశ్వర ఆలయ నిర్మాణానికి సిజిఆర్ ట్రస్ట్ చైర్మన్, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి రూ.1,50,000 విరాళం అందజేశారు. శనివారం ఆలయ కమిటీ సభ్యులకు నగదు అందజేశారు. దైవాలయ నిర్మాణం పుణ్యకార్యంగా భావించి భక్తి భావంతో ఈ విరాళం అందజేస్తున్నట్లు తెలిపారు. గ్రామంలో విఘ్నేశ్వర స్వామి ఆలయం నిర్మాణం ద్వారా భక్తుల్లో ఆధ్యాత్మిక చైతన్యం పెంపొందుతుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు ప్రభాకర్ రెడ్డి, పరమేశ్వర్ రెడ్డి, నాయకులు శ్రీనివాస్ రెడ్డి, శాంతవర్మరెడ్డి, కృష్ణ గౌడ్, దాసరినరేందర్ రెడ్డి, కురుమ శేఖర్, వై.శేఖర్ రెడ్డి పాల్గొన్నారు.

# అమీన్పూర్ ఎస్టిపిని తరలిస్తాం.. లేదా రద్దు..!

- ఎస్టిపి ప్లాంట్ ఏర్పాటు పై ఎమ్మెల్యే జిఎంఆర్

పటాన్చెరు,ఏప్రిల్ 18,మన సాక్షి:



ప్రజల అభిప్రాయాలకు అనుగుణంగా అమీన్పూర్ లో ఏర్పాటు చేయదలచిన సీవరేజ్ ట్రీట్మెంట్ ప్లాంట్ (ఎస్టిపి ) ను తరలించడం లేదా రద్దు చేయడం జరుగుతుందని.. ప్రజలు ఎవరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు.శనివారం ఉదయం అమీన్పూర్ డివిజన్ పరిధిలోని 993 సర్వే నంబర్లో ఎస్ టి పి ఏర్పాటు చేయనున్న స్థలంలో శనివారం ఆయా కాలనీల ప్రజలతో ఎమ్మెల్యే జిఎంఆర్ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శరవేగంగా అభివృద్ధి చెందుతున్న అమీన్పూర్ పరిధిలోని మురుగు నీటి జలాలను శుద్ధి చేయాలన్న లక్ష్యంతో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సంయుక్త భాగస్వామ్యంతో ఎస్టిపి ప్లాంట్ ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని తెలిపారు. ఈ ప్లాంట్ ఏర్పాటు ద్వారా తమకు అనారోగ్య సమస్యలు తలెత్తుతాయని స్థానిక కాలనీల ప్రజల నుండి పెద్ద ఎత్తున అభ్యంతరాలు తలెత్తుతున్న నేపథ్యంలో.. మెజార్టీ ప్రజలు, స్థానిక మాజీ ప్రజాప్రతినిధుల అభిప్రాయానికి అనుగుణంగా ఎస్టిపిని తరలించడం లేదా రద్దు చేసేందుకు ప్రభుత్వంతో చర్చించనున్నట్లు తెలిపారు. అవసరమైన పక్షంలో ముఖ్యమంత్రి దృష్టికి సైతం తీసుకుని వెళ్లడం జరుగుతుందని తెలిపారు. ఎట్టి పరిస్థితుల్లోనూ అమీన్పూర్ లో ఎస్టీపీని ఏర్పాటు చేయడం జరగదని స్పష్టం చేశారు. అత్యంత అవసరమైతే ప్రత్యేక పైపులైను ఏర్పాటు చేసి నక్కవాగులోకి తరలించడం జరుగుతుందని తెలిపారు. పనులను వెంటనే నిలిపివేయాలని సంబంధిత అధికారులను, కాంట్రాక్టర్ ను ఆదేశించారు. ప్లాంట్ ఏర్పాటుపై రాజకీయాలు చేయడం మానుకోవాలని సూచించారు.ఈ సమావేశంలో అమీన్పూర్ మున్సిపల్ మాజీ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి, మాజీ ఎంపీపీ దేవానందం, మాజీ జెడ్పీటీసీ సుధాకర్ రెడ్డి, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ నరసింహా గౌడ్, అమీన్పూర్ డిప్యూటీ కమిషనర్ ప్రదీప్ కుమార్, జలమండలి సిజిఎం పద్మజ, జిఎం సుబ్బారాయుడు, మాజీ ప్రజా ప్రతినిధులు, ఆయా కాలనీల ప్రజలు పాల్గొన్నారు.

## బిఆర్ అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణకు విశారదన్ మహారాజ్..!



వెల్దండ,ఏప్రిల్ 18,మన సాక్షి:

నాగర్ కర్నూలు జిల్లా వెల్దండ మండలం బొల్లంపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని చల్లపల్లి గ్రామంలో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణకు తెలంగాణ రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీ రాష్ట్ర జేఏసీ చైర్మన్, ధర్మ సమాజ్ పార్టీ అధినేత డాక్టర్ విశారధన్ మహారాజ్ హాజరవుతున్నట్లు అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు పకాడి బసవయ్య తెలిపారు. ఏప్రిల్ 29న జరుగు బీఆర్ అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణకు ముఖ్యఅతిథిగా పాల్గొనాలని శనివారం కమిటీ సభ్యులు బర్కత్ పుర పార్టీ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి కోరడం జరిగింది. దీంతో స్పందించిన ఆయన ఈనెల 29వ తేదీన ఆవిష్కరణ కార్యక్రమం ఏర్పాటుకు పాల్గొంటున్నట్టు విశారదన్ మహారాజ్ నిర్ణయించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయనకు కమిటీ సభ్యులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ధర్మసమాజ్ పార్టీ కల్వకుర్తి నియోజకవర్గం ఇంచార్జ్ వంకేశ్వరం రమేష్, అంబేద్కర్ యువజన సంఘం కమిటీ పడాల వెంకటేష్, కొమ్ము రవి, పకాడీ జగదీశ్వర్, పకాడీ శశి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరూ సురక్షితంగా గమ్యాన్ని చేరుకోవాలి

ఆమనగల్లు,ఏప్రిల్ 18,మన సాక్షి:



తెలంగాణ ప్రభుత్వం ప్రజా పాలన-ప్రగతి ప్రణాళికలో భాగంగా అరైవ్-అలైవ్ రోడ్డు భద్రత కార్యక్రమము శనివారం ఆమనగల్లు పోలీస్ స్టేషన్ పరిధిలో జీరో ఎన్ఫోర్స్మెంట్ డే నిర్వహించారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించిన వారికి జరిమానాలు విధించకుండా కౌన్సెలింగ్ నిర్వహించారు. హెల్మెట్ ధరించకపోవడం అతివేగంగా వాహనాలు నడపడం రాంగ్‌సైడ్ డ్రైవింగ్ చేయడం నిర్లక్ష్యంగా డ్రైవింగ్ చేయడం వంటి ట్రాఫిక్ ఉల్లంఘనల వల్ల కలిగే ప్రమాదాల గురించి వారికి అవగాహన కల్పించారు. విద్యార్థులకు తల్లి దండ్రులకు యువకులకు అవగాహన సదస్సు నిర్వహించారు.స్థానిక సీఐ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ విద్యార్థులు చిన్న వయస్సు నుండే ట్రాఫిక్ నిబంధనల పట్ల అవగాహన కలిగి ఉండాలని సూచించారు. మైనర్లు వాహనాలు నడపడం చట్టరీత్యా నేరమని ద్విచక్ర వాహనంపై వెళ్లేటప్పుడు తప్పని సరిగా హెల్మెట్ ధరించాలని కోరారు. అతి వేగం ప్రమాదకరం అని గుర్తిస్తూ ప్రతి ఒక్కరూ సురక్షితంగా గమ్యాన్ని చేరుకోవడమే లక్ష్యంగా ఉండాలని తెలిపారు.

## జాతీయ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడికి ఘన స్వాగతం



ఆమనగల్లు,ఏప్రిల్ 18,మన సాక్షి:

హైదరాబాద్ ధర్నా చౌక్ వద్ద జరిగిన కిసాన్ న్యాయ్ మహా ధర్నాలో పాల్గొనేందుకు విచ్చేసిన జాతీయ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ఉదయ్ భాను ఛిబ్కు ను శనివారం ఆమనగల్లు మండల అధ్యక్షులు వస్పుల శ్రీకాంత్ రాష్ట్ర ఆర్గనైజేషన్ ప్రధాన కార్యదర్శి వంగ లక్ష్మికాంత్ రెడ్డి ఘన స్వాగతం పలికారు. రైతుల సమస్యలపై పోరాడేందుకు చేపట్టిన ఈ కీలక కార్యక్రమంలో కాంగ్రెస్ శ్రేణులు పెద్ద ఎత్తున పాల్గొని జాతీయ నాయకత్వానికి తమ మద్దతును తెలియజేశారు.ఈ సందర్భంగా స్థానిక నాయకులు ఉదయ్ భానుతో భేటీ అయ్యి పలు అంశాలపై చర్చించారు.

## వ్యవసాయ చట్టాలు సంక్షేమ పథకాల పై న్యాయ అవగాహన

- జిల్లా జూనియర్ సివిల్ జడ్జి అపూర్వ రవళి

పెన్ పహాడ్ ఏప్రిల్ 18,మన సాక్షి:



వ్యవసాయ చట్టాలు, సంక్షేమ పథకాలు న్యాయ సేవలపై మొదటి అదనపు జిల్లా జూనియర్ సివిల్ జడ్జ్ అపూర్వ రవళి అవగాహన కల్పించారు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని వ్యవసాయ న్యాయ సహాయ కేంద్రంలో, రైతు సమాజ ప్రయోజనం కోసం వ్యవసాయ చట్టాలు, సంక్షేమ పథకాలపై న్యాయ అవగాహన కల్పించారు. సందర్భంగా మాట్లాడుతూ భారతదేశానికి రైతు వెన్ను వెన్నుముక ఆర్థికపరమైన సమస్యల వల్ల రైతుల ఆత్మహత్యలు చేసుకోవడం పరిష్కారం కాదని అదే విధంగా ప్రభుత్వాల ద్వారా చాలా పథకాలు అందుబాటులో ఉన్నాయని వాటిని తెలుసుకొని వాటిని అనుసరించడం ఆచరణలో పెట్టడం ద్వారా వారితో పాటు వారి కుటుంబాలు కూడా బాగుంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ నూకల సుదర్శన రెడ్డి, జాయింట్ సెక్రెటరీ పాసాల బాలరాజు , స్పోర్ట్స్ అండ్ కల్చరల్ సెక్రటరీ పత్తిపాక రాధాకృష్ణ , డి. ఎల్. ఎస్. ఎ నామినేటెడ్ మెంబర్ గుంటూరు మధు భారసోసియేషన్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ మీసాల శ్రీనివాస మండల తాసిల్దార్ రాజశేఖర్ రెడ్డి , ఎంపీడీవో ఏ జానయ్య,ఎం.ఏ.ఓ. అనిల్ కుమార్ , లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ బట్టిపల్లి ప్రవీణ్ కుమార్, కే ప్రియదర్శిని, పంచాయతీ కార్యదర్శి నాగరాజు, పారా లీగల్ వాలంటీర్స్ గజ్జల ధర్మారెడ్డి, ఒగ్గు ప్రవీణ్, మీసాల నాగయ్య, వరకాల అంజయ్య, సోమన్న, తదితరులు పాల్గొన్నారు.

## జిపిఓ ముస్తఫా మరణం తీరని లోటు

తుంగతుర్తి,ఏప్రిల్ 18, మన సాక్షి:



తుంగతుర్తి నియోజకవర్గ పరిధిలోని తిరుమలగిరి మండలంలోని వెలిశాల గ్రామంకు చెందిన జిపిఓ. ముస్తఫా విధులు నిర్వర్తించుకొని కోదాడలోని తన నివాసానికి వెళ్తుండగా దురాజ్‌పల్లి వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో దురదృష్టవశాత్తు అకాల మరణం చెందడం అత్యంత విషాదకరం. వారి మృతితో గ్రామం ఒక మంచివ్యక్తిని కోల్పోయింది. వారి ఆత్మకు శాంతి చేకూరాలని మనస్ఫూర్తిగా భగవంతుని ప్రార్థిస్తూ, వారి కుటుంబ సభ్యులకు ఈ కఠిన సమయంలో ధైర్యం కలగాలని కోరుకుంటున్నాము.ఈ సందర్భంగా సూర్యాపేట ఏరియా హాస్పిటల్‌లో సూర్యాపేట అదనపు కలెక్టర్ వేణుమాధవ్,తిరుమలగిరి తాసిల్దార్. వెలిశాల గ్రామ పంచాయతీ సెక్రటరీ బింజా కాంగ్రెస్ నాయకులు కుంభం సతీష్ గౌడ్ , మొరిగాల వెంకన్న .తదితరులు పూలమాలలు వేసి ఘనంగా శ్రద్ధాంజలి ఘటించారు.

## సాయి సన్నిధిలో అడిషనల్ సెషన్స్ జడ్జి కులకర్ణి ప్రత్యేక పూజలు

చింతపల్లి,ఏప్రిల్ 18,మన సాక్షి:



చింతపల్లి మండల కేంద్రంలోని స్థానిక సాయిబాబా సన్నిధిలో నల్లగొండ అడిషనల్ సెషన్స్ జడ్జి కులకర్ణి, దేవరకొండ అడిషనల్ జె ఎఫ్ సి ఎం స్నేహ, కెవిఎస్ హరీష్ బాబు,శనివారం వారు బాబాను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ నిర్వాహకులు వారికి ప్రత్యేకంగా ఆహ్వానం పలికి వేద పండితులచే ప్రత్యేక పూజా కార్యక్రమాలు చేయించి ఆశీర్వచనాలు అందజేశారు. సందర్భంగా నల్లగొండ జిల్లా సెషన్ జడ్జి కులకర్ణి మాట్లాడుతూ ఎంతో చక్కగా ఆహ్లాదకరమైన వాతావరణంలో దేవాలయం నిర్మితమై ఉండి ప్రతి ఒక్క భక్తున్ని బాబా ఆకట్టుకుంటున్నారన్నారు. దేవాలయ పరిసర ప్రాంగణ ప్రాంతాలలో పరిశుభ్రతతో పాటు భక్తులకు నిత్య అన్న ప్రసాద వితరణ కార్యక్రమం ఆలయ నిర్వాహకులు చేపట్టడం ఎంతో అభినందనీయమన్నారు. అదేవిధంగా గోశాలను కూడా ఎంతో చక్కగా నిర్వహించడం ఈ ప్రాంత ప్రజలు చేసుకున్న అదృష్టమన్నారు. ప్రతి ఒక్కరు దైవచింతనతో మానసిక ప్రశాంతత కలిగి ఉండాలన్నారు. అనంతరం దేవాలయ కమిటీ నిర్వాహకులు వారికి సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేసి సాయిబాబా ప్రతిమను అందజేశా రు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ నిర్వాహకులు, చైర్మన్ మంచి కంటి ధనంజయ, కోశాధికారి ఊరే కృష్ణయ్య, ప్రధాన కార్యదర్శి కోమిరిశెట్టి వెంకటయ్య, తడకమళ్ళ శ్రీనివాస్, కుంభం పుల్లారెడ్డి, వేద పండితులు, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ప్రయాణికులకు రోడ్ సేఫ్టీ అవగాహన సదస్సు

గుర్రంపోడు,ఏప్రిల్ 18, మన సాక్షి :



గుర్రంపోడు మండలం ఆములూరు ఎక్స్ రోడ్డు వద్ద అరైవ్ ఆలైవ్ రోడ్ సేఫ్టీ కార్యక్రమంలో భాగంగా ప్రయాణికులకు రహదారి భద్రతపై ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గుర్రంపోడు ఎస్ఐ వెంకన్న హాజరై ప్రజలకు ట్రాఫిక్ నియమాల ప్రాముఖ్యతను వివరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, సీటుబెల్ట్ వినియోగించాలని, మద్యం సేవించి వాహనాలు నడపకూడదని సూచించారు. వేగ పరిమితులను పాటించడం ద్వారా అనేక ప్రమాదాలను నివారించవచ్చని తెలిపారు.ప్రతి ఒక్క వాహనదారులు, డ్రైవర్లు చెల్లుబాటు అయ్యే డ్రైవింగ్ లైసెన్స్, వాహన రిజిస్ట్రేషన్, ఇన్సూరెన్స్, ఫిట్నెస్ సర్టిఫికెట్, కలిగి ఉండాలని తెలిపారు. ప్రయాణికులు జాగ్రత్తగా వ్యవహరించి, ట్రాఫిక్ నియమాలను కచ్చితంగా పాటించాలని ఎస్ఐ వెంకన్న కోరారు. కార్యక్రమంలో స్థానికులు, వాహనదారులు, పోలీస్ సిబ్బంది, పాల్గొన్నారు.

# ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించాలి

**నల్లగొండ, ఏప్రిల్ 18,మన సాక్షి.**




నల్గొండ మునిసిపల్ కార్పొరేషన్ కమిషనర్ ఆధ్వర్యంలో అన్ని శాఖల అధికారులు, ఇంజినీరింగ్, రెవెన్యూ, శానిటేషన్ సిబ్బంది, వార్డు అధికారులతో కమిషనర్ శరత్చంద్ర సమీక్ష సమావేశం నిర్వహించారు. పట్టణంలో ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పన, వేసవి నేపథ్యంలో తీసుకోవాల్సిన చర్యలు, ఆదాయ వృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారంపై కమిషనర్ పలు కీలక ఆదేశాలు జారీ చేశారు.కమిషనర్ మాట్లాడుతూ ట్రాఫిక్ సిగ్నల్స్ వద్ద ప్రజలకు ఉపశమనం కల్పించేందుకు షేడ్ నెట్ ఏర్పాటు చేయుటకు అనువైన ప్రదేశాలను గుర్తించి వెంటనే పనులు ప్రారంభించి సోమవారంలోగా పూర్తి చేయాలని ఆదేశించారు. అదే విధంగా పట్టణంలోని ప్రధాన ప్రదేశాల్లో సమ్మర్ వాటర్ పాయింట్లు (చలివేంద్రాలు) వెంటనే ఏర్పాటు చేసి ఈరోజు నుంచే ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని సూచించారు. పట్టణంలోని అన్ని శ్మశాన వాటికలలో పారిశుధ్యం,తాగునీరు, వీధి దీపాలు తదితర మౌలిక సదుపాయాలు కల్పించాలని ఆదేశించారు. అలాగే పట్టణంలోని ఓపెన్ జిమ్‌లను గుర్తించి మరమ్మతులు, ఆయిలింగ్, గ్రీసింగ్, బోల్ట్ ఫిట్టింగ్ తదితర పనులు చేపట్టి వారం రోజుల్లో ప్రజల వినియోగానికి సిద్ధం చేయాలని సూచించారురెవెన్యూ వసూళ్లపై ప్రత్యేక దృష్టి సారించిన కమిషనర్, ఆస్తిపన్నుపై 5 శాతం రిబేట్ పై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించి, ఈ అవకాశాన్ని వినియోగించుకునేలా వార్డు అధికారులు ప్రజలను ప్రోత్సహించాలని ఆదేశించారు. అలాగే అండర్ అసెస్‌మెంట్,అన్ అసెస్‌మెంట్ ఆస్తులను గుర్తించి సైట్ రివిజన్ నిర్వహించి పన్ను పరిధిలోకి తీసుకురావాలని, డోర్ నంబర్లు లేని ఇళ్లను గుర్తించి వెంటనే డోర్ నంబర్లు కేటాయించి పన్ను వసూళ్లు చేపట్టాలని సూచించారు.అదేవిధంగా ట్రేడ్ లైసెన్సులు, నీటి పన్ను వసూళ్లు, పెన్షన్ దరఖాస్తులు సహా సంబంధిత వార్డుకు సంబంధించిన అన్ని పనులు సమర్థవంతంగా నిర్వహించాలని, ప్రజా ఫిర్యాదులను సకాలంలో పరిష్కరించి ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని కమిషనర్ స్పష్టం చేశారు.ఈ సమావేశంలో ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ బి. రాములు, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు పి. అశోక్, కార్తీక్, అసిస్టెంట్ ఇంజనీర్లు దిలీప్, అసీం బాబా, ప్రవీణ్, శానిటరీ సూపర్వైజర్ జి. శ్రీనివాస్, శానిటరీ ఇన్‌స్పెక్టర్ ప్రదీప్ రెడ్డి, రెవెన్యూ అధికారి శివరాం రెడ్డి, టీఎంసీ శ్రీనివాస్, వార్డు అధికారులు పాల్గొన్నారు.

# ధాన్యం సేకరణలో రైస్ మిల్లర్లు పూర్తి సహకారం అందించాలి

**రైతు సంక్షేమ కమిషన్ చైర్మన్ కోదండ రెడ్డి**

**నల్లగొండ,ఏప్రిల్ 18,మన సాక్షి:**



రబీ ధాన్యం సేకరణ మార్గదర్శకాలను పాటించడంలో రైస్ మిల్లర్లు పూర్తి సహకారం అందించాల్సిన అవసరం ఉందని రాష్ట్ర వ్యవసాయ, రైతు సంక్షేమ కమిషన్ చైర్మన్ ఎం. కోదండ రెడ్డి అన్నారు.శనివారం ఆయన నల్గొండ కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో రైస్ మిల్లర్లు, రైతు సంఘాల ప్రతినిధులు , ధాన్యం సేకరణ అధికారులతో సమీక్ష నిర్వహించారు .రాష్ట్ర ప్రభుత్వం ఎక్కడా లేని విధంగా రైతులకు అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నదని, రైతుబంధు, రైతు బీమా తో పాటు, కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి ధాన్యాన్ని కొనుగోలు చేస్తున్నదని, అందువల్ల ధాన్యం కొనుగోలులో ఎట్టి పరిస్థితులలో రైతుని ఇబ్బంది పెట్టడానికి వీలు లేదని అన్నారు . అధికారులు,ప్రజా ప్రతినిధులు, మిల్లర్లు అందరూ రైతులను ఆదుకోవాల్సిన అవసరం ఉందని, ఈ విషయంలో పూర్తి సహకారం అందించాలని కోరారు. ఎఫ్ సి ఐ నిబంధనల ప్రకారమే ధాన్యం కొనుగోలు నిర్వహించడం జరుగుతున్నదని, అయితే రైతుకు, మిల్లర్లకు ఎలాంటి సంబంధం ఉండదని, కొనుగోలు కేంద్రానికి రైతుకు మాత్రమే సంబంధం ఉంటుందని, ఈ విషయంలో రైస్ మిల్లర్లు రైతులను ఇబ్బంది పెట్టకూడదని కోరారు. రైతు కమిషన్ సభ్యులు చెవిటి వెంకన్న, నల్గొండ మార్కెట్ కమిటీ చైర్మన్ జూకూరి రమేష్,, రైతు కమిషన్ మెంబర్ సెక్రెటరీ గోపాల్ మాట్లాడారు.సమావేశం ప్రారంభమైన వెంటనే రెవెన్యూ. అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్ మాట్లాడుతూ నల్గొండ జిల్లాలో ఈ యసంగి లో 5,58,000 ఎకరాలలో వరి పంట సాగు చేయడం జరిగిందని, ఇందులో 3,80,000 ఎకరాలలో దొడ్డు ధాన్యం, లక్ష 70 వేల ఎకరాలలో సన్న ధాన్యం సాగు చేశారని, మొత్తం 14 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం మార్కెట్ కు వస్తుందని అంచనా వేయడం జరిగిందని, ఇందుకుగాను జిల్లా వ్యాప్తంగా 439 కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకున్నామని, గత సంవత్సరంతో పోలిస్తే 136 కేంద్రాలు అధికంగా ప్రతిపాదించామని, ఇప్పటివరకు 330 కేంద్రాలు ప్రారంభించి 50 వేల మెట్రిక్ టన్నులు కొనుగోలు చేసినట్లు అయిన వెల్లడించారు. అంతకుముందు చైర్మన్ సమీక్ష నిర్వహించేందుకు జిల్లా కలెక్టర్ కార్యాలయానికి రాగా జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ చైర్మన్ కు పుష్పగుచ్చం అందజేసి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ధాన్యం కొనుగోలు పై చర్చించారు. జిల్లా కలెక్టర్ బి చంద్రశేఖర్ మాట్లాడుతూ మార్చి 15 వరకు భూభారతి పెండింగ్ దరఖాస్తులు పరిష్కరించామని మాత్రమే ఉన్నాయని సాదా బై నామ కేసులను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తున్నట్లు తెలిపారు .ఆదర్శ రైతు రామిరెడ్డి ,రైస్ మిల్లర్ల సంఘం మిర్యాలగూడ కార్యదర్శి శ్రీనివాస్, నల్గొండ కార్యదర్శి భద్రాద్రి రాములు, మిల్లర్ల సమస్యలను సమావేశం దృష్టికి తీసుకువచ్చారు. డిఆర్డిఓ శేఖర్ రెడ్డి, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి శ్రవణ్ కుమార్, తదితరులు ఈ సమావేశానికి హాజరయ్యారు.

# ప్రభుత్వం రూపొందించిన విధానాల ప్రకారమే ధాన్యం సేకరణ చేయాలి

**- రైతు కమిషన్ చైర్మన్ కోదండ రెడ్డి**

**నల్లగొండ,ఏప్రిల్ 18,మన సాక్షి:**



ప్రభుత్వం రూపొందించిన విధివిధానాల ప్రకారమే ధాన్యం సేకరణ చేయాలని రాష్ట్ర వ్యవసాయ, రైతు సంక్షేమ కమిషన్ చైర్మన్ ఎన్. కోదండ రెడ్డి అన్నారు. కొనుగోలు కేంద్రాలలో రైతులు ధాన్యం అమ్మిన తర్వాత మిల్లులకు వెళ్లాల్సిన అవసరం లేదని ,ఒకవేళ ఎవరైనా రైతులను రైస్ మిల్లులకు పంపిస్తే సంబంధిత అధికారులే బాధ్యత వహించాల్సి ఉంటుందని ఆయన హెచ్చరించారు.శనివారం రైతు కమిషన్ చైర్మన్ కోదండ రెడ్డి నల్గొండ జిల్లా కేంద్రం సమీపంలో ఉన్న ఆర్జాల బావి ,ఎస్ఎల్ బి సీ మార్కెట్ యార్డ్ లో ఉన్న ధాన్యం కొనుగోలు కేంద్రాలను సంబంధిత అధికారులతో కలిసి తనిఖీ చేశారు. కొనుగోలు కేంద్రాలలోని ధాన్యపు రాశులు, తేమ, తాలు,తరుగు తదితర వివరాలను తెలుసుకోవడమే కాకుండా ధాన్యాన్ని ప్రత్యక్షంగా పరిశీలించారు.అనంతరం రెండుచోట్ల రైతులు, హమాలీలు, ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహకులు, అధికారులతో సమావేశాలు నిర్వహించారు ధాన్యం సేకరణ పాలసీకి విరుద్ధంగా ఎవరు సేకరణ చేయకూడదని, ధాన్యం కొనుగోలు విషయంలో రైతులను ఇబ్బంది పెడితే సహించేది లేదని, ఇందుకు సంబంధిత శాఖల అధికారులే బాధ్యత వహించాల్సి ఉంటుందని హెచ్చరించారు. ధాన్యం కొనుగోలులో మిల్లర్ల,ప్రమేయం ఉండరాదని ,కొనుగోలు కేంద్రంలో రైతు, కొనుగోలు కేంద్రం నిర్వాహకులకు మాత్రమే సంబంధం ఉంటుందని, ధాన్యం అమ్మిన వెంటనే రైతుకు పక్కా రశీదు ఇవ్వాలని, అనంతరం రైతు బ్యాంక్ అకౌంట్లో డబ్బులు జమ చేయాలని చెప్పారు. కొనుగోలు కేంద్రం నుండి మిల్లులకు ధాన్యాన్ని పంపించిన తర్వాత మీల్లులకు వెళ్లాల్సిన బాధ్యత అధికారులదేనని, ధాన్యం విషయంలో రైస్ మిల్లర్ల పెత్తనం కుదరదని, గతంలో పద్ధతి చెల్లదని ఆయన స్పష్టం చేశారు. తాలు ,తరుగు ,తేమకు సంబంధించి ఏవైనా సమస్యలు ఉంటే రైతులు కొనుగోలు కేంద్రంలోనే పరిష్కారం చేసుకోవాలని, మిల్లర్లకు ఏదైనా సమస్య ఉంటే ప్రభుత్వంతో మాట్లాడి పరిష్కరించుకోవాలని ఆయన తెలిపారు.రైతు సంక్షేమ

కమిషన్ సభ్యులు చెవిటి వెంకన్న మాట్లాడారు.రైతు సంక్షేమ కమిషన్ మెంబెర్ సెక్రెటరీ గోపాల్, నల్గొండ మార్కెట్ కమిటీ చైర్మన్ జూకూరి రమేష్ ,రెవెన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్ వై. అశోక్ రెడ్డి ,మార్కెటింగ్ ఎడి ఛాయాదేవి, పౌరసరఫరాల జిల్లా మేనేజర్ రాంపతి నాయక్, డిఎస్ఓ, తహసిల్దార్ పరశురాం, మాజీ జెడ్పిటిసి గుమ్మలమోహన్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాసరెడ్డి, ఆదర్శ రైతు రామిరెడ్డి, తదితరులు ఉన్నారు.

# దేశి గోరక్షణ,సంరక్షణ కోసం పాటుపడాలి

**చింతపల్లి,ఏప్రిల్ 18,మన సాక్షి:**



అంతరించిపోతున్న దేశి గోరక్షణ సంరక్షణ కోసం ప్రతి ఒక్క హిందువు పాటు పడవలసిన అవసరం ఉన్నదని నల్లగొండ జిల్లా గొ రక్షక కమిటీ అధ్యక్షులు గుర్రం వెంకటరమణ పేర్కొన్నారు. శనివారం చింతపల్లి మండలం కురుమేడు గ్రామంలోని ప్రసన్న ఆంజనేయ స్వామి ప్రాంగణంలో ఈనెల 23న సాయంత్రం నాలుగు గంటల నుంచి 7 గంటల వరకు నల్లగొండ జిల్లా కేంద్రంలో క్లాక్ టవర్ వద్ద బహిరంగ సభ నిర్వహిస్తున్నట్లు వారు పేర్కొన్నారు. ఈ సందర్భంగా గోడ పత్రికను వారు ఆవిష్కరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశి గోవుల వంశ పరిరక్షణ, సంవర్ధన కోసం గొ రక్షక సంవర్ధన సమితి విశేష కృషి చేస్తుందని, స్వదేశీ గోవుల ప్రాధాన్యతను సమాజానికి తెలియజేయడం, రైతుల్లో అవగాహన పెంపొందించడం లక్ష్యంగా సమితి పలు కార్యక్రమాలు నిర్వహిస్తోందని పేర్కొన్నారు.దేశి గోవులైన గిర్, సాహివాల్, ఒంగోలు వంటి జాతులను కాపాడటం, వాటి సంఖ్యను పెంచడం సమితి ప్రధాన లక్ష్యమని నిర్వాహకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో మాల్, మర్రిగూడెం, నాంపల్లి మండలాల అధ్యక్షులు సందు పట్ల రాజేష్, సాగర్ ప్రఖండ ఉపాధ్యక్షుడు పొగాకు సోమప్ప, ప్రఖండ సహాయ కార్యదర్శి నాదిరి సత్యనారాయణ, నల్గొండ ప్రఖండ సత్సంగ ప్రముఖ గుమ్మడవెల్లి సత్యనారాయణ, మాతృశక్తి నిర్వాహకురాలు నాదిరి స్వప్న, గ్రామ మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# పంచాయతీ కార్యదర్శుల అధ్యక్షుడిగా శ్రీనివాస్ రావు..!

**కంగ్టి, ఏప్రిల్ 18, మన సాక్షి :**



సంగారెడ్డి జిల్లా కంగ్టి మండల ఫోరం పంచాయతీ కార్యదర్శుల నూతన కమిటీ శనివారం ఏకగ్రీవంగా ఎన్నికైనది.తెలంగాణ పంచాయతీ సెక్రెటరీ జిల్లా ఫోరం జనరల్ సెక్రటరీ జె.రాజు అధ్యక్షతన, ఎన్నికల అధికారిగా యు.సుభాస్ ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా కమిటీ ఏర్పాటయింది. మండల అధ్యక్షుడిగా బీ. శ్రీనివాస్ రావు,జనరల్ సెక్రటరీగా సంతోష్ కుమార్,గౌరవ అధ్యక్షులుగా యు.సుభాష్, శ్రీనివాస్ రెడ్డి, కోశాధికారిగా మహేష్, ఉపాధ్యక్షులుగా జ్ఞాన్ దేవ్, లక్ష్మి, జాయింట్ సెక్రటరీగా రమేష్, శిరీష, స్పోర్ట్స్ సెక్రటరీగా అజీమొద్దీన్ , ఈసి మెంబెర్స్ గా దేవయ్య, ఆనంద్, సంతోషిణి, లింగయ్య, భీమ్ రావ్ లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.

# సంక్షేమ వారోత్సవాలను విజయవంతం చేయాలి

**నారాయణపేట టౌన్, ఏప్రిల్ 18, మన సాక్షి :**



ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా ఈ నెల 20 నుంచి 26 వరకు నిర్వహించే సంక్షేమ వారోత్సవాలను సంబంధిత అధికారులు విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ తెలిపారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా నిర్వహించే సంక్షేమ వారోత్సవాలపై శనివారం హైదరాబాద్ నుంచి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు సంబంధిత ఉన్నతాధికారులతో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష జరిపారు. వారం రోజుల పాటు నిర్వహించే ఆయా కార్యక్రమాలను నిర్దేశించిన ప్రణాళికకు అనుగుణంగా నిర్వహించాలన్నారు. వసతి గృహాల విద్యార్థులకు క్విజ్, ఉపన్యాసం, చిత్రలేఖనం పోటీలు నిర్వహించాలన్నారు. వీసీ అనంతరము జిల్లా కలెక్టర్ అధికారులకు పలు సూచనలు చేశారు.జిల్లాలో సంక్షేమ వారోత్సవాలను విజయవంతం చేసేందుకు అన్ని ఏర్పాట్లు చేయాలన్నారు. సంక్షేమ శాఖల అధికారులు, ప్రాంతీయ సమన్వయకర్తలు, మండలాల ప్రత్యేక అధికారులు, ఎంపీడీఓలు, తహసీల్దార్లు వారోత్సవాలను పూర్తి స్థాయిలో విజయవంతం చేసేందుకు చిత్తశుద్ధితో కృషి చేయాలని అన్నారు.వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ రెవిన్యూ శ్రీను, అదనపు కలెక్టర్ లోకల్ బాడీ ఫణీంద్ర రెడ్డి, డిఆర్డిఏ అధికారి మొగులప్ప తదితరులు పాల్గొన్నారు.

# రెయిన్బో గ్రూప్ ఆఫ్ స్కూల్ నుండి నవోదయ పాఠశాలకు ఎంపిక

**చింతపల్లి,ఏప్రిల్ 18,మన సాక్షి:**




చింతపల్లి మండల పరిధిలోని మాల్ వెంకటేశ్వర నగర్ ( గొడకొండ్ల ) గ్రామంలోని రెయిన్బో గ్రూప్ ఆఫ్ పాఠశాలలో ఐదవ తరగతి చదువుతున్న మల్లోజు జస్వంత్ 2025 -26 విద్యా సంవత్సరానికి నవోదయ ఎంట్రన్స్ పరీక్షలో 85 మార్కులు సాధించి సీటు సాధించాడు. ఈ సందర్భంగా నవోదయ సీటు సాధించిన విద్యార్థి జస్వంత్ ను, వారి తల్లిదండ్రులను శనివారం రెయిన్బో గ్రూప్ ఆఫ్ పాఠశాల యాజమాన్యం ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ ఎండీ.కాజా నవాజ్ మాట్లాడుతూ మా పాఠశాల నుండి జస్వంత్ నవోదయ ఎంట్రన్స్ పరీక్ష రాసి ప్రవేశ పరీక్షలో సీటు సాధించడం ఎంతో అభినందనీయమని వారన్నారు. ఈ సందర్భంగా విద్యార్థి కృషిని ప్రశంసిస్తూ వారి తల్లిదండ్రుల కు పాఠశాల అధ్యయపక బృందానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ వీరేశం, పాఠశాల అధ్యాపక బృందం, విద్యార్థిని విద్యార్థులు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# తాలు పేరుతో జరిగే దోపిడీని అరికట్టాలి

**కేతేపల్లి,ఏప్రిల్ 18,మన సాక్షి:**



రైతులు రేయనక పగలనక ఆరుగాలం శ్రమించి పండించిన వరి ధాన్యంను కోత కోసిన తర్వాత కొనుగోలు కేంద్రానికి తరలిస్తే కొనుగోలు కేంద్రంలో తాలు పేరుతో కోతలు కోసి రైతులకు గిట్టుబాటు ధర అందని ద్రాక్ష గా చేస్తున్నారని, ఉన్నత అదికారులు స్పందించి వెంటనే తాలు పేరుతో జరిగే కోతల దోపిడీని వెంటనే అరికట్టాలని తెలంగాణ మహిళా రైతు సంఘం రాష్ట్ర కన్వీనర్ కందాల ప్రమీల ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కేతేపల్లి మండలం లోని కాసనగోడు బొప్పారం గ్రామాలలో గల వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతు సంఘం నాయకులు సందర్శించారు. ఈ సందర్భంగా రైతులకు ధాన్యం కొనుగోలు కేంద్రాలలో ఏర్పాటు చేయాల్సిన వసతులు కల్పించడంలో నిర్లక్షం గా వ్యవహరిస్తున్నారని అన్నారు. సరిపడ స్థలం లేదని, మంచినీరు లేదని, చలువ పందిర్లు లేవని, వర్షాలు వస్తే పట్టాలు లేవని ఆమె విమర్శించారు. అనేక సమస్యల నడుమ కొనుగోలు కేంద్రాలను నిర్వహిస్తూ, అందులో తాలు పేరుతో కోతలు విదిస్తు మొత్తంగా చూస్తే రైతులకు ఇంతగా కష్టం చేసినా గిట్టుబాటు ధర అందడం లేదని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో రైతు సంఘం మండల కార్యదర్శి చెరుకు సత్తయ్య, సంఘం మండల ఉపాధ్యక్షులు మన్నెం మల్లయ్య, గుండగాని బాగ్యమ్మ, సుంకరి సత్తయ్య, టంగుటూరి వెంకన్న, కర్ర భిక్షం రెడ్డి, నిలం సైదులు, బయ్య రామచంద్రం, కుంచం రామచంద్రం, చెరుకు నర్సయ్య, తదితర రైతులు పాల్గొన్నారు.

# ఆలయ నిర్మాణానికి పెనుగొండ నుండి మట్టి ఇటుకలతో పూజలు



**తుంగతుర్తి,ఏప్రిల్ 18, మన సాక్షి:**

తుంగతుర్తి మండల పరిధిలోని మండల ఆర్యవైశ్య సంఘ సభ్యులంతా ఒకే తాటిపై వాసవి కన్యకా పరమేశ్వరి దేవి నూతన ఆలయం కోసం ఈనెల 26న భూమి పూజ చేయుటకు నూతన మట్టి ఇటుకలను పెనుగొండలోని వాసవి మాత దేవాలయం పురాతనమైన దేవాలయం వద్ద పండితుల పూజలతో మట్టి ఇటుకలను తుంగతుర్తి లోనే శ్రీ పట్టాభిరామచంద్రస్వామి దేవాలయంలో భద్రపరచడం జరిగిందన్నారు.శుక్రవారం 6 గంటల సమయంలో మండల ఆర్యవైశ్య అధ్యక్షులు ఈగ నాగన్న మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాల నుండి తుంగతుర్తి మండలంలో భూమి కొనుగోలు చేశామని అట్టి భూమి లో ఈ మధ్యకాలంలోనే మా మండలంలోని ఆర్యవైశ్య సంఘ సభ్యులంతా ఐక్యంగా వాసవి మాత దేవాలయాన్ని నిర్మించుటకు మండల ఆర్యవైశ్యులంతా ఏకమై 102 గోత్రాలతో 102 మంది లక్ష రూపాయలు లేదా 50 వేల రూపాయల నగదును ఇచ్చిన వారికి శాశ్వత సభ్యత్వం ఈ దేవాలయ ట్రస్టు నూతనంగా ఏర్పాటు చేసుకోవడం జరుగుతుందన్నారు.అదే విధంగా మన తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాలలోని ఆర్యవైశ్యులు ముందుకు వచ్చి మన కులదేవత వాసవి మాత దేవాలయ నిర్మాణానికి మీ వంతు సహకారం మీ చేతనైనది అందించాలని మా మండల ఆర్యవైశ్య సంఘ సభ్యులు మనవి. ఈ కార్యక్రమంలో ఈగ లక్ష్మయ్య బండారు దయాకర్ తల్లాడ కేదారి నారాయణ బిక్షం ఈగ నాగన్న గోపవరపు సత్యనారాయణ ఓరుగంటి సుభాష్ శ్రీనివాస్ బండారు శేషు తల్లాడు శ్రీనివాస్ చొక్కాయ పలు గ్రామాల ఆర్యవైశ్య సంఘ సభ్యులు పాల్గొన్నారు.

# వేబ్రిడ్జ్ మోసం పై అధికారుల ఉక్కుపాదం

## మనసాక్షి కథనానికి స్పందన

**గరిడేపల్లి,ఏప్రిల్ 18,మన సాక్షి:**

సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండలం తాళ్ళ మల్కాపురం గ్రామ పరిధిలోని శ్రీ వెంకటేశ్వర వేబ్రిడ్జ్ అక్రమాలపై మన సాక్షి లో ప్రచురితమైన కథనానికి అధికారులు తక్షణమే స్పందించారు.రైతు గండు సతీష్‌కు జరిగిన అన్యాయాన్ని వెలుగులోకి తేవడమే కాకుండా, వ్యవస్థలోని లోపాలను ఎండగట్టిన తీరుపై సర్వత్రా హర్షం వ్యక్తమవుతోంది.వెలిదండ గ్రామానికి చెందిన రైతు గండు సతీష్ తాను పండించిన ధాన్యాన్ని విక్రయించే క్రమంలో తాళ్ళ మల్కాపురం వేబ్రిడ్జ్‌పై తూకం వేశారు. అక్కడ వచ్చిన తోకముకు బయట వచ్చిన తూకంకు మధ్య ఉన్న వ్యత్యాసం చూసి ఆయన అవాక్కయ్యారు.వేబ్రిడ్జి పేరు తూకం ఫలితం కేజీలలో వ్యత్యాసం శ్రీ వెంకటేశ్వర వేబ్రిడ్జ్ తాళ్ళ మల్కాపురం 4440 కేజీలు వైష్ణవి మిల్లు మిర్యాలగూడ 4560 కేజీలు 120 కేజీలు తక్కువకేవలం ఒకే లోడులో సుమారు 120 కేజీల తక్కువ రావడంపై రైతు ప్రశ్నిస్తే, యాజమాన్యం నుంచి కనీస స్పందన కరువైంది. పైగా నిర్లక్ష్యపు సమాధానాలతో బాధితుడిని వేధించారు. దాంతో
' మనసాక్షి, పత్రిక కథనం ప్రచురితమైంది. స్పందించిన అధికారులు 24 గంటల వ్యవధిలోనే పౌర సరఫరాల శాఖ, తూనికలు,కొలతల శాఖ అధికారులు అప్రమత్తమయ్యారు.




**ఆకస్మిక తనిఖీలు:**
ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు గరిడేపల్లి మండలంలోని అన్ని వేబ్రిడ్జ్‌లపై ఆకస్మిక తనిఖీలు చేపట్టాలని నిర్ణయించారు. తూకాల్లో మోసాలకు పాల్పడే నిర్వాహకులపై కేవలం జరిమానాలతో సరిపెట్టకుండా, క్రిమినల్ కేసులు నమోదు చేయాలని యోచిస్తున్నారు.లైసెన్స్ రద్దు డిమాండ్ సదరు వేబ్రిడ్జ్ లైసెన్స్‌ను తక్షణమే రద్దు చేసి, బాధితుడైన రైతుకు నష్టపరిహారం చెల్లించాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు.

**ప్రజా పక్షాన మన సాక్షి:**
రైతుల చెమట చుక్కను దోచుకుంటున్న దళారులు, అక్రమ వేబ్రిడ్జ్ నిర్వాహకుల గుట్టు రట్టు చేయడంలో,మనసాక్షి ఎప్పుడూ ముందుంటుంది. రైతులు హర్షం వ్యక్తం చేశారు.

## సూర్యాపేటలో వృద్ధురాలి దారుణ హత్య..బంగారం దోపిడీ..!

**సూర్యాపేట ,ఏప్రిల్ 18,మన సాక్షి:**




సూర్యాపేట జిల్లా కేంద్రంలోని 28వ వార్డులో వృద్ధురాలి ఇరుగు పాపమ్మ దారుణ హత్య కలకలం రేపింది. గుర్తుతెలియని దుండగులు ఆమెను హతమార్చి, ఒంటిపై ఉన్న బంగారు ఆభరణాలను అపహరిం చుకుపోయారు.సమాచారం అందుకున్న ఎస్సైలు ఐలయ్య, ఏడుకొండలు హుటాహుటిన ఘటనా స్థలానికి చేరుకొని విచారణ చేపట్టారు. క్లూస్ టీమ్ ఆధారాలను సేకరిస్తోంది. కేసు నమోదు చేసిన పోలీసులు గాలింపు చర్యలు ముమ్మరం చేశారు.

## మొగులప్ప కుటుంబానికి ఆర్థిక సహాయం

**బషీరాబాద్,ఏప్రిల్ 18, మన సాక్షి:**

బషీరాబాద్ మండల కేంద్రంలో నావంగి గ్రామానికి చెందిన ముగులప్ప మరణించిన విషయం తెలుసుకుని సర్పంచ్ శ్రీకాంత్ 3000 రూపాయలు అంత్యక్రియలకు వారి కుటుంబానికి అందజేయడం జరిగింది.ఆర్థిక సాయం అందుకున్న కుటుంబ సభ్యులు అండగా ఉంటానని తెలిపారు.



# రోడ్డు భద్రతా నియమాలు పాటిద్దాం..!

## ట్రాఫిక్ రూల్స్ పాటించడం మన సామాజిక బాధ్యత జోగులాంబ గద్వాల జోన్ డీఐజీ ఎల్.ఎస్. చౌహాన్

**నారాయణపేట టౌన్, ఏప్రిల్ 18 మనసాక్షి :-**




రోడ్డు భద్రత నియమాలు పాటించి ప్రమాదాలు నివారిద్దామని జోగులాంబ గద్వాల జోన్ 07 డిఐ జిఎల్ ఎస్ చౌహాన్ ప్రజలకు పిలుపు నిచ్చారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా నారాయణపేట జిల్లా కేంద్రంలో శనివారం అరయవ్ అలైన్' కార్యక్రమం కింద రోడ్డు భద్రతపై ప్రజల్లో చైతన్యం కల్పించేందుకు జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యం లో ద్విచక్ర వాహనాలతో హెల్మెట్ ధరించి భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ ద్వారా హెల్మెట్ ధరించడం, ట్రాఫిక్ నియమాలు పాటించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని ప్రజలు, వాహ నదారులకు సందేశం అందించారు. ఈ ర్యాలీలో జోగులాంబ జోన్-07 డీఐజీ ఎల్.ఎస్. చౌహాన్ , జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ తో పాటు జిల్లా పోలీసు అధికారులు, సిబ్బంది, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ ర్యాలీ మార్కెట్ యార్డ్ నుంచి ప్రారంభమై అంబే ద్కర్ చౌరస్తా, సత్యనారా యణ చౌరస్తా, యాద్గిర్ రోడ్డు, పాత బస్టాండ్, సెంటర్ చౌక్ మీదుగా శ్రీ గార్డెన్ వరకు కొనసాగింది. అనంతరం శ్రీ గార్డెన్స్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో డీఐజీ ఎల్.ఎస్. చౌహాన్ మాట్లా డుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా అరయవ్ అలైన్ కార్యక్రమం ద్వారా రోడ్డు ప్రమాదాల నివారణకు పోలీసు శాఖ ఆధ్వర్యంలో విస్తృత అవగా హన కార్యక్రమాలు నిర్వహి స్తున్నట్లు తెలిపారు. దేశవ్యా ప్తంగా ప్రతి సంవత్సరం లక్ష లాది మంది రోడ్డు ప్రమాదాల్లో ప్రాణాలు కోల్పోతు న్నారని, ట్రాఫిక్ నియమాలు కచ్చితంగా పాటిస్తేనే ఈ ప్రమాదాలను తగ్గించవచ్చని ఆయన పేర్కొన్నారు.జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ మాట్లాడుతూ ప్రజలు ఇంటి నుండి వెళ్లి మళ్లీ సురక్షితంగా ఇంటికి చేరుకోవడమే ఈ' కార్యక్రమం ప్రధాన ఉద్దేశ మని తెలిపారు. యువత సమాజంలో మార్పు తీసుకు రావడానికి ముందుకు రావా లని, హెల్మెట్, సీట్ బెల్ట్ వినియోగాన్ని అలవాటు చేసుకోవాలని సూచించారు.అలాగే జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ మాట్లాడుతూ నారాయణపేట జిల్లాలో ప్రతి సంవత్సరం 100కు పైగా రోడ్డు ప్రమాదాల్లో మరణాలు సంభవిస్తున్నాయని తెలిపా రు. ఈ సంఖ్యను తగ్గించాలంటే ప్రతి ఒక్కరు డిఫెన్స్ డ్రైవింగ్ అలవాటు చేసుకోవాలని, డ్రైవింగ్ సమయం లో జాగ్రత్తగా ఉండాలని సూచించారు.
రోడ్డు భద్రతను దైనందిన జీవితంలో భాగం గా చేసుకోవాలని, ట్రాఫిక్ నియమాలు తప్పనిసరిగా పాటించాలని కోరారు. హెల్మెట్, సీట్ బెల్ట్ విని యోగం ప్రమాదాల నివార ణలో కీలకమని తెలిపారు.ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ రియాజ్ హుల్ హక్, డీఎస్పీ లు నల్లపు లింగయ్య, మహేష్, సీఐలు శివశంకర్, సైదులు, భగవంత్ రెడ్డి, ఆర్.ఐ. విజయ్ భాస్కర్, ఆర్టీవో నెంబర్ పోషల్ రాజేష్, కౌన్సిలర్ మహేష్, ఎస్ఐలు వెంకటేశ్వర్లు, రాజు, రమేష్,సతీష్ రెడ్డి , వెంకటేష్ గౌడ్, నరేష్, బాలరాజు, పోలీసు సిబ్బంది, యువకులు,విద్యార్థులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్ పట్టివేత

**మిర్యాలగూడ,ఏప్రిల్ 18,మన సాక్షి:**



మండలంలోని కాల్వపల్లి గ్రామ శివారులోని మూసి వాగులో నుండి అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్లు రూరల్ పోలీసులు సీజ్ చేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. అక్రమంగా ఇసుక తరలిస్తున్నారనే సమాచారం మేరకు పెట్రోలింగ్ సిబ్బంది కాలువ పల్లిలోని జంగాల కాలనీకి వెళ్లేసరికి ఒక ట్రాక్టర్ దాని ట్రాలీ నిండా ఇసుక నింపుకొని కాల్వపల్లి తండా గ్రామం వైపు నుండి మిర్యాలగూడ వైపుకు వస్తుండగా ట్రాక్టర్ యొక్క వివరాలు తెలుసుకున్నారు. ట్రాక్టర్ నెంబర్ పరిశీలించగా కాల్వపల్లి కి చెందిన ట్రాక్టర్ డ్రైవర్ ఓనర్ కళ్లెం ఎల్లయ్య ( ట్రాక్టర్ నెంబరు టీఎస్ 05యుబి8772, ట్రాలీ నెంబర్ టీఎస్05యుబి8773 ) కలదు. అట్టి ట్రాక్టర్ ను పోలీస్ స్టేషన్ తీసుకువచ్చి ట్రాక్టర్ డ్రైవర్ పైన కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. అక్రమంగా ఎటువంటి అనుమతులు లేకుండా ఇసుక రవాణా కు పాల్పడినట్లయితే, చట్టపరమైన చర్యలు తీసుకొనిబడునని, వాహనాలను జప్తి చేసి కోర్టు నందు డిపాజిట్ చేయడం జరుగుతుందని తెలిపారు.

## ఎమ్మెల్యే బిఎల్ఆర్‌కు సన్మానం

**మిర్యాలగూడ, ఏప్రిల్ 18, మన సాక్షి:**

మిర్యాలగూడలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 135వ జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించిన ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డిని శనివారం ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ సంఘాల నేతలు ఘనంగా సన్మానించారు.అనంతరం భారత రాజ్యాంగాన్ని బహుజన సంఘాలు బహుకరించారు.



## బాలకేంద్రంలో వేసవి శిక్షణ శిబిరం అడ్మిషన్స్ ప్రారంభం

**నారాయణపేట టౌన్, ఏప్రిల్ 18, మన సాక్షి :**




బాలకేంద్రంలో ఈనెల 25 నుండి 6సంవత్సరాల నుండి 14సంవత్సరాల చిన్నారులకు వేసవి శిక్షణ శిబిరం నిర్వహిస్తున్నట్లు బాలకేంద్రం సూపరింటెండెంట్ మహిపాల్ రెడ్డి తెలిపారు. సాయంత్రం 5గంటల నుండి 7 గంటల వరకు నృత్యం, గాత్రం, చిత్రలేఖనం తబల సితార్, రిదం ప్యాడ్ అంశాలలో 41రోజులపాటు వేసవి శిక్షణ శిబిరం ఉంటుందని ఆయన తెలిపారు.వేసవి శిక్షణ శిబిరం అడ్మిన్స్ ప్రారంభమైనట్లు, ఓబీసీ విద్యార్థులకు అడ్మిషన్ ఫీజు 50రూపాయలు, ఎస్సి ఎస్టీ విద్యార్థులకు ఎలాంటి ఫీజు లేకుండా ఉచితంగా శిక్షణ నిస్తున్నట్లు తెలిపారు. శనివారం బాలకేంద్రంలో వేసవి శిక్షణ శిబిరం లో కళలు నేర్చుకొనేందుకు 11 మంది చిన్నారులు అడ్మిషన్స్ పొందారన్నారు. లయన్స్ క్లబ్ కార్యదర్శి సాయినాథ్ అథ్లెటిక్స్ జిల్లా కార్యదర్శి రమణ ఈ వేసవి శిక్షణ శిబిరంను ప్రారంభించారు. అనంతరంవారు మాట్లాతు వేసవి సెలవులను వృధా చేయాకుండా బాలకేంద్రంలోతమకు నచ్చిన కళలు నేర్చుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వసంత్ కుమార్, విద్యార్థుల తల్లి దండ్రులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే సహకారంతో సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత

**వెల్దండ,ఏప్రిల్ 18,మన సాక్షి:**



కల్వకుర్తి కాంగ్రెస్ సీనియర్ నాయకులు జక్కుల చిన్న జంగయ్య యాదవ్ యువసేన సభ్యుల చేత అందజేశారు. మండల పరిధిలోని చౌదర్ పల్లి గ్రామానికి చెందిన లోడిగా సాయికుమార్ తండ్రి తిరుపతయ్య కు సీఎంఆర్ఎఫ్ ద్వారా మంజూరైన రూ.43,000/- వేల రూపాయల చెక్కును శనివారం అందజేశారు. ఈ కార్యక్రమంలో జక్కుల చిన్న జంగయ్య యాదవ్ యువసేన సభ్యులు మల్లేష్ యాదవ్, కొండల్ యాదవ్, కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షులు దుబ్బల వెంకటయ్య, వార్డు సభ్యులు దువ్వాసి జగన్,దువ్వాసి శ్రీశైలం, భగవాన్ రెడ్డి, తదితరులు ఉన్నారు.

## బాధితునికి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేత

**శివంపేట,ఏప్రిల్ 18,మన సాక్షి:**



శివంపేట మండలంలోని గుండ్లపల్లి గ్రామానికి చెందిన సిహెచ్ సాయి మల్లు ఆంజనేయులుకు రూ:60 వేల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును ఎమ్మెల్యే వాకిటి సునీత లక్ష్మారెడ్డి అందజేశారు ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పెంజర్ల శ్రీనివాస్ యాదవ్. గ్రామ శాఖ అధ్యక్షులు వెంకటేష్ గౌడ్ పంచాయతీ సభ్యులు సదానంద ముదిరాజ్. మహేందర్ యాదవ్ ప్రభాకర్ దుబ్బయ్య పీసీ ఆంజనేయులు కార్యకర్తలు ఉన్నారు.

## రామగుండం నగర పునర్నిర్మాణంలో భాగస్వాములు కండి

**గోదావరిఖని,ఏప్రిల్ 18,మన సాక్షి:**



రామగుండం నగర పునర్నిర్మాణంలో భాగస్వాములు కావాలని రామగుండం నగర మేయర్ మహంకాళి స్వామి అన్నారు.శనివారం 41వ డివిజన్ ఎల్ బి నగర్ లో డిప్యూటీ మేయర్ పాతపెల్లి ఎల్లయ్య , స్థానిక కార్పొరేటర్ మార్కపురి సూర్యతో కలిసి పర్యటించారు.ఈ సంధర్భంగా డివిజన్ లోని ప్రదాన మురుగునీటి కాలువతో పాటు ఇతర కాలువల్లో కూడా పూడిక తీయించి నీళ్ళు సాఫీగా ప్రవహించేలా ఏర్పాట్లు చేశారు. కాలువలో ప్రవహానికి ఆటంకం కలిగిస్తూ పెరిగిన పిచ్చి చెట్లను , కొమ్మలను తొలగించడంలో మేయర్ తో పాటు పలువురు కార్పొరేటర్లు కూడా పాలు పంచుకున్నారు.బ్లేడ్ మిషన్ సహాయంతో చెట్ల కొమ్మలను నరకడంలో సహకరించారు. కాలువలో చెత్త వేయకుండా మునిసిపల్ సిబ్బందికి ఇవ్వాలని స్థానికులకు స్వయంగా చెప్పడంతో పాటు ఇంటింటా తిరుగుతూ అవగాహన కల్పించాలని మెప్మా ఆర్ పి లను మేయర్ ఆదేశించారు. చెత్త బయట పడవేసే వారికి జరిమానాతో పాటు మునిసిపల్ సేవలను కూడా నిలిపివేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో పలువురు కార్పొరేటర్లు , నగర పాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ నాయిని వెంకట స్వామి , ఎస్ ఇ గురువీర , ఇ ఇ . పి వి. రామన్ , డి ఇ .ఇ లు జగదీష్ , అఫ్తాబ్ , ఎ ఇ మనోజ్ , టి పి ఎస్ నవీన్ , టి పి బి ఓ కళ్యాణ్ , ఎలెక్ట్రికల్ ఎ ఇ రాంజీ , సానిటరీ ఇన్స్పెక్టర్ సంపత్ తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పార్టీ ఎస్సీ సెల్ మండల అధ్యక్షునిగా కొమ్ము నాగేష్

**వెల్దండ,ఏప్రిల్ 18,మన సాక్షి:**



వెల్దండ మండలంలో బిఆర్ఎస్ పార్టీ ఇటీవల నూతన కార్యవర్గం ఎన్నుకోవడం జరిగింది. దీంతో మండల పరిధిలోని చోక్కన్నపల్లి గ్రామానికి చెందిన కొమ్ము నాగేష్ బిఆర్ఎస్ మండల పార్టీ ఎస్సీ సెల్ మండల అధ్యక్షునిగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నాగేష్ మాట్లాడుతూ.. పార్టీ నాపై నమ్మకంతో ఇంత ఉన్నత పదవి కట్టబెట్టినందుకు ఎప్పుడు అందుబాటులో ఉండి పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని తెలిపారు. అనంతరం పార్టీ అధిష్టానానికి, మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేయాలి

**ఊర్కొండ, ఏప్రిల్ 18,మన సాక్షి:**



ఉరుకొండ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు అయూబ్ పాషా ఆధ్వర్యంలో ఉరుకొండ మండల కేంద్రంలో ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించడం జరిగింది.ఈ సమావేశంలో పార్టీ సంస్థాగత విషయాలు, నాయకుల, కార్యకర్తల సమన్వయంతో మండలంలో పార్టీ బలోపేతానికి అందరం కలసి కట్టుగా పని చేయాలని నిర్ణయించుకున్నారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు , మండల సర్పంచులు వివిధ గ్రామాల ముఖ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

# సంక్షేమ వసతి గృహాలలో మౌలిక వసతి సదుపాయాలు కల్పించాలి

**నారాయణపేట టౌన్, ఏప్రిల్ 18, మన సాక్షి :**




వసతి గృహాలను వార్డెన్లు తమ ఇంటిలా భావించాలనీ అక్కడ ఉండే విద్యార్థినీ విద్యార్థులను సొంత పిల్లలలా చూసుకోవాలి. వంద శాతం కచ్చితమైన మెనూ ప్రకారం విద్యార్థులకు అల్పాహారం, భోజనం, స్నాక్స్ అందించాలి. జిల్లాలోని అన్ని ప్రభుత్వ వసతి గృహాలలో మౌలిక వసతి సదుపాయాల కల్పన కు వెంటనే ప్రతిపాదనలు సిద్ధం చేసి పంపించాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ సూచించారు. శనివారం జిల్లా కలెక్టరేట్ లోని వీసీ హాల్ లో జిల్లాలోని ఎస్సీ ఎస్టీ, బీసీ సంక్షేమ వసతి గృహాల వార్డెన్ల ( హెచ్ డబ్ల్యు ఓ)తో కలెక్టర్ సుదీర్ఘ సమీక్ష సమావేశం నిర్వహించారు. నేటి బాలలే రేపటి భావి భారత పౌరులు అని, ప్రభుత్వ పరంగా వచ్చే ప్రతిదీ వారికి అందించడం మన బాధ్యత, వృత్తి ధర్మం అని కలెక్టర్ తెలిపారు. ప్రతీ వసతి గృహంలో విద్యార్థులకు సరిపడా నీళ్ళు, విద్యుత్, ఫ్యాన్లు, మరుగుదొడ్లు, వెలుతురు ఉండాలన్నారు. ముఖ్యంగా బాలికల వసతి గృహాలలో మరుగుదొడ్లు, స్నానపు గదులు తగినన్ని ఉండాలని తెలిపారు. వసతి గృహాలలో మెనూ అమలు కావడం లేదనే ఫిర్యాదులు తన దృష్టికి వచ్చాయని, ఇకపై అలాంటి ఫిర్యాదులు రాకుండా లేకుండా వంద శాతం మెనూ అమలు చేయాలని కలెక్టర్ తేల్చి చెప్పారు. ఇతర జిల్లాల్లో( వికారాబాద్, మరి కొన్ని జిల్లాలు) మెనూ అమలు చేస్తున్నారని, మరి మన జిల్లాలో ఎందుకు అమలు చేయడం లేదని వార్డెన్ల ను ఆయన ప్రశ్నించారు. వర్కర్లు లేరని, సరుకులు సరిపోవడం లేదని, అవసరమైన సామాగ్రి లేదనే కారణాలు చెప్పకుండా మెనూ ప్రకారం విద్యార్థులకు అల్పాహారం భోజనం స్నాక్స్ ఇవ్వాల్సిందేనని

ఆయన స్పష్టం చేశారు. విద్యార్థుల మెనూ విషయంలో తాను కాంప్రమైజ్ కానని సూటిగా చెప్పారు. తాను వికారాబాద్ జిల్లాలోని ప్రతీ వసతి గృహాన్ని సందర్శించానని, ఆయా వసతి గృహాలలో విద్యార్థులతో కలిసి భోజనం చేసి నాణ్యతను పరిశీలించానని సమావేశంలో కలెక్టర్ గుర్తు చేశారు. తాను వికారాబాద్ జిల్లాలోని సంక్షేమ వసతి గృహాలలో కల్పించిన వసతి సదుపాయాల బిఫోర్ / ఆఫ్టర్ చిత్ర మాలికలను సమావేశంలో పవర్ పాయింట్

ప్రజెంటేషన్ ద్వారా వార్డెన్లకు చూపించారు. ముందుగా సొంత భవనాలలో కొనసాగుతున్న వసతి గృహాలలో చేయాల్సిన మరమ్మతు పనుల కోసం స్థానికంగా ఉండే తాపీ మేస్త్రీలు,

ఎలక్ట్రీషియన్లు, ప్లంబర్ల ను పిలిపించి ఎంత వ్యయం అవుతుందో ప్రతిపాదనలు తయారు చేసి నెక్స్ట్ సమావేశం నాటికి తీసుకురావాలని ఆదేశించారు. ఈ సమావేశంలో ఎస్సీ ఎస్టీ, బీసీ సంక్షేమ శాఖ అధికారి అబ్దుల్ ఖలీల్, ఏఎస్ డబ్లుఓ పరమేశ్, జిల్లాలోని ఆయా వసతి గృహాల వార్డెన్లు పాల్గొన్నారు.

# శ్రీశ్రీ దేనా నాయక్ మందిర ప్రహరీ నిర్మాణానికి సామాగ్రి అందజేత

**వెల్దండ, ఏప్రిల్ 18,మన సాక్షి:**



నాగర్ కర్నూలు జిల్లా వెల్దండ మండల పరిధిలోని అల్లం తోట బావి తండా సర్పంచ్, గుండాల దేవాలయ వైస్ చైర్మన్ ఇస్లావత్ రోజా అరుణ్ నాయక్ గతంలో ఇచ్చిన మాట ప్రకారం శనివారం ప్రహరీ గోడ నిర్మాణానికి అవసరమగు రూ. 40వేల రూపాయల విలువగల నాలుగు ట్రాక్టర్ల గ్రానైట్ రాయిని, దేవాలయ కమిటీ సభ్యులు రఘుపతి నాయక్ ఆధ్వర్యంలో సమకూర్చడం జరిగింది. అనంతరం సర్పంచ్ కు కమిటీ సభ్యులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపి అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దేవాలయ నిర్మాణాలు ఆధ్యాత్మికతతో పాటు భక్తి భావాన్ని నెలకొల్పి, ఈ సమాజాన్ని సక్రమమైన దారిలో నడపడానికి ఉపయోగపడతాయని పేర్కొన్నారు.

# రైతుల సంక్షేమమే ప్రభుత్వం లక్ష్యం

**- మార్కెట్ చైర్మన్ శివారెడ్డి**



**నారాయణపేట టౌన్, ఏప్రిల్ 18, మన సాక్షి :**

రైతుల సంక్షేమమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తుందని నారాయణ పేట వ్యవసాయ మార్కెట్ చైర్మన్ ఆర్. సదా శివారెడ్డి అన్నారు. శనివారం నారాయణపేట మండలంలోని లింగంపల్లి, కొల్లంపల్లి,బోయిన్ పల్లి గ్రామాలలో ఐ కే పి వరి కొనుగోలు కేంద్రాలను ఆయన ప్రారంబించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాల ద్వారా ధాన్యానికి గిట్టుబాటు ధరతో పాటు బోనస్ ఇస్తుందన్నారు. రైతులు కొనుగోలు కేంద్రాలలోనే ధాన్యం విక్రయించి లబ్ధి పొందాలని కోరారు. యాసంగి రబి సీజన్ కు సంబంధించి ప్రభుత్వ మద్దతు ధర 2389, అదేవిధంగా సాధారణ రకం 2369 రూపాయలు ఇస్తున్నట్టు తెలిపారు, సన్న రకాలకు అదనంగా 500 రూపాయలు బోనస్ కూడా ప్రభుత్వం ఇస్తుందన్నారు, రైతులు దళారులను నమ్మి మోసపోకుండా మహిళల ద్వారా నిర్వహించే ఐకెపి కేంద్రాలలో వరి ధాన్యాన్ని అమ్మాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వ్యక్తిగత సహాయకులు మాధవ రెడ్డి , మార్కెట్ కమిటీ డైరెక్టర్ శరణప్ప, లింగంపల్లి సర్పంచ్ భాగ్య, కొల్లంపల్లి సర్పంచ్ ముక్కిడి మన్నెమ్మ, బోయిన్ పల్లి సర్పంచ్ వెంకటేష్, లక్ష్మీపూర్ సర్పంచ్ మమత, ఎ పి ఎం నారాయణ, సి సి లక్ష్మి,ఆయా గ్రామాల వి ఓ ఏలు సరిత, రేణుక,రమాదేవి, సురేష్ చారి, జగన్ గౌడ్, గౌసుద్దీన్, జనార్దన్ గౌడ్, రామ్ రెడ్డి, సుదర్శన్ గౌడ్ ఆ ఆయా గ్రామైక్య సంఘాల ప్రతినిధులు కమిటీ మెంబర్లు పాల్గొన్నారు.

# సమ్మర్‌లో ఉచిత స్కేటింగ్ క్లాసులు

**మేడ్చల్ మల్కాజిగిరి,ఏప్రిల్ 18, మన సాక్షి:**



సమ్మర్ లో ఉచిత స్కేటింగ్ క్లాసులు. ఈసీఐఎల్, ఏఎస్ రావు నగర్ పరిసర ప్రాంతంలో వేసవి సెలవుల్లో పిల్లలకు ఉచిత స్కేటింగ్ క్లాసులు నిర్వహిస్తున్నట్లు కోచ్ కన్నా గౌడ్ తెలిపారు. ఈ మేరకు కోచ్ కన్నా గౌడ్ మాట్లాడుతూ ఎండా కాలంలో సమయం వృధా చేసుకోకుండా ఏదో ఒక ఆక్టివిటీ ఉండాలని ఇది ఒక సువర్ణ అవకాశం అని తెలిపారు. ప్రతిరోజు ఉదయం 6:00 నుంచి 7:00 గంటల వరకు ఏఎస్ రావు నగర్ హుడా పార్కులోని స్కేటింగ్ గ్రౌండ్లో ఉచితంగా స్కేటింగ్ క్లాసులు నిర్వహించడం జరుగుతుంది. మరిన్ని వివరాల కొరకు 9949743152 నెంబర్ ను సంప్రదించగలరని కోరారు.

# ఎంపీ తేజస్వి సూర్య వ్యాఖ్యలు బాధాకరం

**ఆమనగల్లు, ఏప్రిల్ 18,మన సాక్షి:**

భారతీయ జనతా పార్టీకి చెందిన ఎంపీ తేజస్వి సూర్య తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుపై ఇటీవల చేసిన వ్యాఖ్యలు తీవ్రంగా ఖండించ దగినవని మాజీ మార్కెట్ డైరెక్టర్ సురమల్ల సుభాష్ అన్నారు. తెలంగాణ ప్రజల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసే విధంగా చేసిన ఈ వ్యాఖ్యలు బాధాకరమని ఆయన పేర్కొన్నారు. తెలంగాణ ఏర్పాటును పాకిస్తాన్ భారత్ విభజన తో పోల్చటం తీవ్ర అభ్యంతరకరం అని అన్నారు. ఇలాంటి నిరాధార అవమానకర ఆరోపణలు చేయడం ద్వారా ప్రజల ఆత్మ గౌరవాన్ని కించపరిచే టట్లు ప్రయత్నం చేయడం తగదని ప్రజాస్వామ్య వ్యవస్థలో బాధ్యతాయుతమైన పదవిలో ఉన్న ప్రజాప్రతినిధులు తమ మాటల్లో సంయమనం పాటించాలని సురమల్ల సుభాష్ సూచించారు. తెలంగాణ ప్రజల గౌరవాన్ని కించపరచే వ్యాఖ్యలను వెంటనే ఉప సంహరించుకుని ప్రజలకు క్షమాపణ చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రతిష్టను దెబ్బతీయడానికి ప్రయత్నిస్తే ప్రజలు తగిన సమాధానం ఇస్తారని హెచ్చరించారు.

# వైకుంఠ రథం ప్రారంభం



**శివంపేట,ఏప్రిల్ 18,మన సాక్షి:**

శివంపేట మండలంలోని పెద్ద గొట్టిముక్కల గ్రామానికి నవాబుపేట కంపెనీ ఫ్లెమింగ్ కంపెనీ ఎండి ప్రకాష్ పెద్ద గొట్టుముక్కల గ్రామ సర్పంచ్ మోకాళ్ల నవీన్ కుమార్ లో వైకుంఠ రథాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా నవాబుపేట కంపెనీ ఫ్లెమింగ్ కంపెనీ ఎండి ప్రకాష్ మాట్లాడుతూ గ్రామానికి ఎంతో కొంత సహాయం చేయాలని ఉద్దేశంతోనే పెద్దగొట్టుముక్కల గ్రామానికి వైకుంట రతాన్ని తన సొంత ఖర్చులతో మూడు లక్షల రూపాయల విలువతో వైకుంఠ రథాన్ని చేయించి అప్పగించడం జరిగిందని ఎండి చెప్పారు. పెద్ద గొట్టుముక్కల గ్రామ సర్పంచ్ ముఖాల నవీన్ వైకుంఠ రథం. కావాలని తన దృష్టికి తేవడంతో వెంటనే నిదురతో వైకుంఠ రథాన్ని చేయించి పెద్ద గొట్టిముక్కల గ్రామానికి గ్రామపంచాయతీకి అప్పగించడం జరిగింది అని చెప్పారు. వైకుంఠ రథానికి సహకరించిన. ఫ్లెమింగ్ కంపెనీ యాజమాన్యం. రాజేందర్ హెచ్ ఆర్ మనోహర్. రామ్ కుమార్ హెచ్ఆర్ రాజేందర్ కంపెనీ యజమాన్యానికి వారికి ప్రత్యేకంగా సర్పంచ్ మోకాళ్ల నవీన్ ఉపసర్పంచ్ ఆంజనేయులు పంచాయతీ సభ్యులు గ్రామస్తులు ప్రత్యేకంగా నవాబుపేట ఫ్లెమింగ్ కంపెనీ యజమాన్యానికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. పంచాయతీ సభ్యులు సాయికుమార్ హరీష్ మంగలి మనోహర్ రెడ్డి వాకిటి వీరారెడ్డి బి మల్లేష్ మోకాల శ్రీనివాస్ జంగం మల్లేశం అరవింద్ రెడ్డి అనిల్ రెడ్డి మంగలి ఆంజనేయులు వాకిటి పెంటారెడ్డి బాబు యాదవ్ కమ్మరి మల్లేశం గ్రామపంచాయతీ సభ్యులు గ్రామస్తులు పెద్దలు తదితరులు ఉన్నారు.

# రైతులకు సబ్సిడీ పై గడ్డి కత్తిరించే యంత్రాలు పంపిణీ

**రామసముద్రం,ఏప్రిల్ 18,మన సాక్షి :**



అన్నమయ్య జిల్లా రామసముద్రం మండలంలోని కేసీపల్లె గ్రామ పంచాయతీలో మండల పశువైద్యాధికారిని పావని ఆధ్వర్యంలో శనివారం రైతులకు గడ్డి కత్తిరించే యంత్రాలను పంపిణీ చేశారు. ఆమె మాట్లాడుతూ రైతులు పశువైద్య కార్యాలయంలో నమోదు చేసుకున్న 21 మంది రైతులకు యంత్రాలు పంపిణీ చేసామని, ఒక్కొక్క యంత్రం విలువ రూ. 40,500లు ఉండగా రైతు వాటా 20,250రూ రైతులు చెల్లించగా స్వర్ణ గ్రామ కార్యాలయం వద్ద రైతులకు పంపిణీ చేయడం జరిగిందని, గ్రామల్లో ఉన్న పాడిరైతులు గడ్డి వృధా కాకుండ ఉండేందుకు ప్రభుత్వం రైతులకు సబ్సిడీతో పంపిణీ చేయడం జరుగుతుందని, ప్రతి పాడి రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ పావని, శ్రీనివాసులు(మంత్రి )ఏ హెచ్ ఓ భారతి, కేశవ, సిబ్బంది భాను ప్రకాష్, దత్తాత్రేయ, రైతులు పాల్గొన్నారు.

# జిల్లాలో మరో పది ఇసుక రీచ్ ల ఏర్పాటు

**- జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్**

**నారాయణపేట టౌన్, ఏప్రిల్ 18, మన సాక్షి :**




జిల్లాలో ప్రస్తుతం ఉన్న ఇసుక రీచ్ లతో పాటు అదనంగా ఇసుక లభ్యత గల మరో పది రీచ్ లను ఏర్పాటు చేసి మన ఇసుక మన వాహనం ద్వారా రవాణాకు ఆన్ లైన్ అనుమతులు ఇవ్వాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ సూచించారు. శనివారం జిల్లా కలెక్టరేట్ లోని వీసీ హాల్ లో కలెక్టర్ అధ్యక్షతన డి.ఎల్.ఎస్.సి( డిస్టిక్ లెవెల్ స్యాశీడ్ కమిటీ) సమావేశం జరిగింది. ఈ సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ మన ఇసుక మన వాహనం ద్వారా ప్రస్తుతం జిల్లాలోని వర్కూరు పరిధిలోని నాలుగు రీచ్ లతో పాటు ఉట్కూర్ మండలంలోనీ నాగిరెడ్డి పల్లి రీచ్ ల నుంచి ఇసుకను తరలించేందుకు ఆన్ లైన్ అనుమతులు జారీ చేస్తున్నామని, ఇకపై జిల్లాలో గుర్తించిన మరో పది ఇసుక రీచ్ ల నుంచి కూడా రవాణాను ఆన్ లైన్ అనుమతులు ఇచ్చేందుకు ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ తెలిపారు. ఆయా రీచ్ లకు కే ఏం ఎల్ మ్యాపింగ్ చేసి రెవెన్యూ, మైనింగ్, భూగర్భ జల వనరుల శాఖ, నీటి పారుదల శాఖ అధికారులు సంయుక్తంగా పరిశీలన చేసి పది రోజుల్లో నివేదిక ఇవ్వాలని ఆదేశించారు. అలాగే అమ్మికుంట, నేరేడుగాం, సంగం బండ, ముశ్రిఫా, రాకొండ( చెక్ డ్యాం) పరిధిలోనూ ఇసుక లభ్యత, రవాణా పై అధికారులు క్షేత్ర స్థాయి పరిశీలన చేయాలన్నారు. గతంలో 21 రీచ్ లు ఉండగా, ఇప్పుడు నాలుగైదు రీచ్ లనే గుర్తించడం ఏమిటని, కనీసం 18 రీచ్ ల నుంచి మన ఇసుక మన వాహనం ద్వారా ఇసుక రవాణా కు అనుమతులు ఇవ్వాలని ఆయన స్పష్టం చేశారు. ఇప్పుడు గుర్తించిన పది రీచ్ లకు సంబంధించి ఆయా శాఖల అధికారుల నివేదికలు క్లియర్ గా ఉన్నా యా లేదా అని కలెక్టర్ ప్రశ్నించారు. ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ శ్రీను, జిల్లా పంచాయతీ అధికారి సుధాకర్ రెడ్డి, మైనింగ్ ఏ డీ గోవింద రాజు, భూగర్భ జల వనరుల శాఖ ఏ డీ రవి, నీటి పారుదల శాఖ ఈ.ఈ. బ్రహ్మానంద రెడ్డి, ధన్వాడ, మరికల్, ఉట్కూర్, మక్తల్,మాగనూరు,కృష్ణా మండలాల తహసీల్దార్లు పాల్గొన్నారు.

# స్థానిక ఎన్నికల్లో గెలుపే లక్ష్యం..!

**- నియోజకవర్గ ఇన్చార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు**

**రామసముద్రం, ఏప్రిల్ 18, మన సాక్షి:**




గత వైకాపా ప్రభుత్వంలో వైసిపి నాయకులు పాల్పడిన భూ అక్రమాలను, అరాచకాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలని నియోజకవర్గ ఇన్చార్జి చమర్తి జగన్ మోహన్ రాజు పేర్కొన్నారు. శనివారం వారం సిద్ధవటం మండలంలో పర్యటిస్తూ స్థానిక పార్టీ కార్యాలయం నందు సిద్ధవటం మండల పార్టీ విస్తృతస్థాయి సమావేశానికి చమర్తి జగన్ మోహన్ రాజు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా చమర్తి మాట్లాడుతూ క్షేత్రస్థాయిలో వైకాపా అరాచకాలను ప్రజలకు వివరించాల్సిన బాధ్యత ప్రతి కార్యకర్తపై ఉందని చమర్తి జగన్ మోహన్ రాజు తెలియజేశారు. పార్టీ కోసం కష్టపడిన ప్రతి కార్యకర్తలు తాను ఎల్లప్పుడూ అండగా ఉంటానని, కార్యకర్తకు ఎటువంటి ఇబ్బంది వచ్చిన అండగా ఉంటానని చమర్తి హామీ ఇచ్చారు. ఇటీవల రాష్ట్ర కమిటీలో నూతనంగా రాష్ట్ర కార్యదర్శిగా ఎన్నికైన శనివారపు మోహన్ రెడ్డి ని అభినందించి భవిష్యత్తులో మరెన్నో ఉన్నత పదవులు అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర డైరెక్టర్ డాక్టర్ వీరభద్రుడు,రాష్ట్ర కార్యదర్శి శనివారపు మోహన్ రెడ్డి, పార్లమెంట్ ఉపాధ్యక్షులు నాగమణి రెడ్డి,మండల పార్టీ అధ్యక్షులు రాజశేఖర్ యాదవ్, సింగల్ విండో చైర్మన్ దశరధ రామానాయుడు,ఆలయ చైర్మన్ రాజేంద్రప్రసాద్ యాదవ్,మండల ప్రధాన కార్యదర్శి రామచంద్ర, సీనియర్ నాయకులు మల్లు వెంకట సుబ్బారెడ్డి, సామా శ్రీనివాసులు, బూసి కృష్ణారెడ్డి, పార్ల సంజీవరాయుడు, రాజారాం, బొడిచర్ల శ్రీను,పుట్ట బాబు,జింక శ్రీను, సుబ్బరాయుడు, కుప్పాల వెంకటసుబ్బయ్య, నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షులు చెంచయ్య నాయుడు,తుర్ర ప్రతాప్ నాయుడు, భాకరాపేట శ్రీనివాసులు, మహిళా నాయకురాలు సుబ్బమ్మ మండల క్లస్టర్ ఇన్చార్జుయూనిట్ ఇన్చార్జులు గ్రామ అధ్యక్షులు బూత్ కన్వీనర్లు కార్యకర్తలు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఇందిరమ్మ గృహాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే సంజీవరెడ్డి..!

**కంగ్టి, ఏప్రిల్ 18, మన సాక్షి :**



కంగ్టి మండల జమ్గి బీ గ్రామ పంచాయతీలో నారాయణఖేడ్ ఎమ్మెల్యే సంజీవరెడ్డి నూతన ఇందిరమ్మ ఇంటిని శనివారం ప్రారంభిం చారు. గ్రామానికి చెందిన వీరమణీ – సంజప్ప అని లబ్ధిగారు ఇందిరమ్మ గృహాన్ని నిర్మించగా ఎమ్మెల్యే రిబ్బన్ కట్ చేసి గృహప్రవేశం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. సొంతింటి కల నెరవేర్చిందుకే కాంగ్రెస్ ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో సిడిసి చైర్మన్ షాదుల్, సర్పంచ్ దత్తు రెడ్డి, మాజీ సర్పంచ్ ఫారూఖ్, మాజీ ఎంపీటీసీ వెంకట్రావు,ఎస్ఐ దుర్గారెడ్డి,కాంగ్రెస్ నాయకులు తదితరులు ఉన్నారు.

# అంగన్వాడిలో ఘనంగా పోషణ పక్వాడ కార్యక్రమం


**వెల్దండ,ఎప్రిల్ 18,మన సాక్షి:**



వెల్దండ మండలం చెర్కూర్ అంగన్వాడి సెక్టార్ పరిధిలోని బండోనిపల్లి గ్రామంలో శనివారం పోషణ పక్వాడ కార్యక్రమం సూపర్వైజర్ సరితా రెడ్డి, ఉప సర్పంచ్ అల్వాల్ యాదవ్ లో ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్వాడి సూపర్వైజర్ మాట్లాడుతూ.. గర్భిణీ స్త్రీలు బాలింత తల్లులకు చిరుధాన్యాలపై అవగాహన కల్పించారు. పోషక ఆహార విలువలు, మహిళలకు చిరుధాన్యాల వల్ల అందే పోషక విలువలను వివరించారు. పోషక విలువలు కలిగిన ఆహార పదార్థాలు తీసుకోవడం వలన కలిగే ప్రయోజనాల గురించి ఆమె క్లుప్తంగా వివరించారు. ప్రతి ఒక్క మహిళ రాగులు, సజ్జలు, కొర్రలు, మొదలగు తృణధాన్యాలతో ఐరన్ పిండి పదార్థాలు అధికంగా లభిస్తాయి అని తెలిపారు. చిరుధాన్యాలను తప్పనిసరిగా మహిళలందరూ స్వీకరించి పోషక విలువలతో కూడిన ఆహారాన్ని తీసుకోవాలన్నారు. అమ్మాయిలకు 18 సంవత్సరాలు నిండిన తర్వాతనే వివాహాలు చేయాలని, పోక్సో చట్టం గురించి, సైబర్ బుల్లింగ్ గురించి సోషల్ మీడియాకు బానిసలు కాకూడదని, ఈ విషయాలన్నింటిపై అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ అల్వాల్ యాదవ్, అంగన్వాడీ టీచర్లు అనసూయదేవి, విజయ, ప్రమీల, శారద, మాత, మరియు గర్భిణీ స్త్రీలు ,బాలింత తల్లులు పాల్గొన్నారు.

# మహిళల కలలను చిదిమేశారు

న్యూఢిల్లీ: భారత నారీశక్తి ఎదగకుండా కాంగ్రెస్ తదితర విపక్షాలు అడ్డుకున్నాయని ప్రధాని మోదీ ఆక్షేపించారు. భారత మహిళల కలలను ధ్వంసం చేశారని విమర్శించారు. 131వ రాజ్యాంగ సవరణ బిల్లు లోక్‌సభలో వీగిపోయిన నేపథ్యంలో.. దేశ ప్రజలను ఉద్దేశించి శనివారం మోదీ ప్రసంగించారు. ఈ సందర్భంగా ప్రధాని దేశ ప్రజలకు క్షమాపణలు చెప్పారు. ఈ బిల్లును ఆమోదింపచేయకపోవడం తనకు బాధ కలిగించిందన్నారు. ఇది ముమ్మాటికీ భ్రూణ హత్యేనని అన్నారు. దేశ హితమే తమకు అత్యంత ముఖ్యమని, కొందరికి మాత్రం దేశం కంటే రాజకీయాలే ముఖ్యమని విమర్శించారు. దేశ హితం కోసం, నారీ శక్తి హితం కోసం బిల్లు తెచ్చామన్న ఆయన.. మహిళా శక్తిని ఈ దేశం ఇంకా చూడాల్సి ఉందన్నారు. స్వార్థ రాజకీయాల కోసం నారీ శక్తిని అడ్డుకున్నారని అన్నారు. మహిళా బిల్లును కాంగ్రెస్, డీఎంకే, టీఎంసీ అడ్డుకున్నాయని, అలాంటి కుటుంబ పార్టీలు మహిళలను ఎదగనీయవన్నారు. ఆ పార్టీలు ఓడించింది బిల్లును కాదు.. మహిళా శక్తిని. తమకు జరిగిన అన్యాయాన్ని మహిళలు ఎప్పటికీ మర్చిపోరు. కాంగ్రెస్, దాని మిత్రపక్షాలు కలిసి మహిళల ఆత్మగౌరవాన్ని దెబ్బతీశాయని అన్నారు. మహిళా బిల్లును అడ్డుకున్న పార్టీలకు తప్పకుండా శిక్ష పడుతుంది. మహిళా రిజర్వేషన్ బిల్లును అడ్డుకున్న పాపం వారిని వదిలిపెట్టదన్నారు. అన్ని విషయాలను మహిళలు గమనిస్తూనే ఉన్నారు. మహిళలు తమ హక్కు కోసం 40 ఏళ్లుగా పోరాడుతున్నారు. రిజర్వేషన్ల కోసం ఎందరో



మహిళలు పోరాటం చేశారు. ఎంతో నిజాయతీతో తెచ్చిన బిల్లును ప్రతిపక్ష నేతలు అడ్డుకున్నారు. మహిళా బిల్లు క్రెడిట్ తీసుకోవాలని విపక్ష నేతలకు విజ్ఞప్తి చేశాం. అన్ని రాష్ట్రాలకు సమాన బలం దక్కేలా బిల్లు తీసుకొచ్చాం. మహిళా బిల్లును అడ్డుకొని విపక్షాలు భ్రూణహత్యకు పాల్పడ్డాయి. ఈ భ్రూణహత్యలో ప్రధాన పాపం కాంగ్రెస్, టీఎంసీ, డీఎంకే, ఎస్పీ పార్టీలదే. మహిళలకు రిజర్వేషన్ ఇవ్వడం విపక్షాలకు ఇష్టం లేదు. కాంగ్రెస్, దాని మిత్రపక్షాలు ప్రాయశ్చిత్తం చేసుకోవాలి. కాంగ్రెస్ పార్టీ.. మహిళా రిజర్వేషన్ బిల్లును గతంలో చాలాసార్లు అడ్డుకుంది. మహిళా బిల్లును అడ్డుకొని విపక్ష పార్టీలు నిజస్వరూపం చూపించాయి. కాంగ్రెస్ పార్టీ పరాన్న జీవిలా బతికేస్తోంది. స్థానిక పార్టీలపై ఆధారపడి ఆ పార్టీ జీవిస్తోంది. మహిళా బిల్లుపై అవే కుట్రలు, కుతంత్రాలు చేశారు. కాంగ్రెస్, తృణమూల్, సమాజ్‌వాదీ, డీఎంకేకు ప్రజలు బుద్ధి చెబుతారు.

నారీశక్తి వందన్ అధినియం బిల్లు వ్యతిరేకులు తగిన మూల్యం చెల్లించుకుంటారు. డీలిమిటేషన్‌పై కాంగ్రెస్, దాని మిత్రపక్షాలు అసత్యాలు ప్రచారం చేశాయి. స్వార్థ రాజకీయాలతో ఆయా రాష్ట్రాల ప్రజలనూ మోసం చేస్తున్నాయి. డీలిమిటేషన్ వల్ల ఏ రాష్ట్రానికీ నష్టం జరగదని స్పష్టంగా చెప్పాను. అన్ని రాష్ట్రాలకు లోక్‌సభలో ప్రాతినిధ్యం పెరుగుతుందని హామీ ఇచ్చాను. బిల్లు ఆమోదం పొందితే అన్ని రాష్ట్రాల్లో సీట్లు పెరిగేవి. సీట్లు పెరిగితే కాంగ్రెస్, టీఎంసీ, ఎస్పీ వంటి అన్ని పార్టీలకు ప్రయోజనమే. రామ్ మనోహర్ లోహియా స్వప్నాలను సమాజ్‌వాదీ పార్టీ తుంగలో తొక్కింది. కాంగ్రెస్ పార్టీ సంస్కరణలకు ఎప్పుడూ వ్యతిరేకమే. జన్‌ధన్, డిజిటల్ పేమెంట్స్, జీఎస్టీని, ఆర్టికల్ 370 రద్దు, ట్రిపుల్ తలాక్ రద్దును కూడా కాంగ్రెస్ వ్యతిరేకించిందని ఈ సందర్భంగా మోడీ ప్రస్తావించారు. ఉగ్రవాదం, నక్సలిజం విషయాల్లోనూ కాంగ్రెస్ వైఖరి మర్చిపోలేం. సంస్కరణ పేరు వింటే చాలు.. కాంగ్రెస్ వెంటనే వ్యతిరేకిస్తుందని మండిపడ్డారు. ఆ పార్టీవన్నీ నెగటివ్ రాజకీయాలు. ఏ సంస్కరణ వచ్చినా కాంగ్రెస్ అడ్డుకుంటుంది.. దుష్ప్రచారం చేస్తుంది. ప్రజలను తప్పుదోవ పట్టించడం కాంగ్రెస్‌కు వెన్నతో పెట్టిన విద్య అని అన్నారు. దేశానికి మేలు చేసే ప్రతి నిర్ణయాన్నీ అడ్డుకోవడం కాంగ్రెస్ నైజం. సైనికుల వన్ ర్యాంక్, వన్ పెన్షన్‌ను 40 ఏళ్లపాటు కాంగ్రెస్ అడ్డుకుంది. దేశంలోని మహిళలు, యువతులు కలిసి కాంగ్రెస్‌కు గట్టిగా జవాబిస్తారని మోదీ అన్నారు.

## బీజపి,కాంగ్రెస్ పార్టీలు మహిళా ద్రోహులు

**వెల్దండ,ఏప్రిల్ 18,మన సాక్షి:**

కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు మహిళా ద్రోహులని వెల్దండ మండల మాజీ జెడ్పిటిసి విజితా రెడ్డి అన్నారు. శనివారం మండల కేంద్రంలో మాట్లాడుతూ.. మహిళా బిల్లును కాంగ్రెస్ పార్టీ అడ్డుకోవడం దుర్మార్గం, మహిళ ద్రోహం అని రాష్ట్రంలో ఉన్న మహిళలు రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీ కూడా తగిన బుద్ధి చెప్పాల్సిన అవసరం ఉందని ఆమె విమర్శించారు. మహిళా శక్తికి మోదీ సర్కార్ వెన్నుపోటు కొలిచిందన్నారు.కాంగ్రెస్ పార్టీ కూడా పార్లమెంట్‌లో జరిగింది ప్రజాస్వామ్య విజయం కాదని, బిజెపి ఆడిన కపట నాటకం అని మండిపడ్డారు.కాంగ్రెస్ పార్టీ వెంటనే మహిళలకు క్షమాపణ చెప్పి రాబోయే రోజుల్లో బిల్లుకు మద్దతు ఇవ్వాలని లేకపోతే చరిత్ర కాంగ్రెస్ మహిళ ద్రోహిగా మిగిలిపోతుందని అని అన్నారు. మహిళలకు చట్టసభల్లో రిజర్వేషన్లు కల్పిస్తామని ఇన్నాళ్లూ ఊరించి, తీరా పార్లమెంటులో బిల్లును వీగిపోయేలా చేసిన బిజెపి తీరును తీవ్రంగా ఖండించారు.

## ఆములూరులో ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

**గుర్రంపోడు, ఏప్రిల్ 18,మన సాక్షి :**



గుర్రంపోడు మండల పరిధిలోని ఆములూరు గ్రామంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని గ్రామ సర్పంచ్, వ్యవసాయ అధికారులు కలిసి ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆములూరు గ్రామ సర్పంచ్ మేకల రమణ సత్య నారాయణ,వ్యవసాయాధికారి మాధవ రెడ్డి, ఏఈఓ జితేందర్ పాల్గొని, ముఖ్య అతిథిగా పాల్గొని కేంద్రాన్ని ప్రారంభించారు.రైతులకు ధాన్యం కొనుగోలు ప్రక్రియ మరియు నాణ్యత ప్రమాణాల గురించి వివరించారు. ఈ కొనుగోలు కేంద్రానికి సెంటర్ ఇన్చార్జిగా బొమ్ము భాగ్యశ్రీ వ్యవహరిస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో బొమ్ము మల్లేష్, బొమ్ము సుధాకర్,మేకల నరసింహ, బొమ్ము బాల మల్లయ్య, మేకల నాగరాజు, కొండ ప్రవీణ్,ఇతర గ్రామస్థులు, రైతులు పాల్గొన్నారు. రైతులు తమ ధాన్యాన్ని దళారులకు అమ్ముకోకుండా, ప్రభుత్వ కేంద్రాల్లోనే విక్రయించి మద్దతు ధర పొందాలని ఈ సందర్భంగా నాయకులు కోరారు.

## బిజెపి ఎంపీ మాటలు సరికాదు

**తుంగతుర్తి,ఏప్రిల్ 18, మన సాక్షి:**



తుంగతుర్తి మండల పరిధిలోని టిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మండల అధ్యక్షుడు తాడికొండ సీతయ్య మాట్లాడుతూ పార్లమెంట్ లో బీజేపీ ఎంపీ తేజస్వి సూర్య తెలంగాణ రాష్ట్ర ఏర్పాటును భారత్... పాకిస్తాన్ విభజనతో పోల్చుతూ మాట్లాడిన విధానాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం. బీజేపీ పార్టీనుంచి అతనిని వెంటనే సస్పెండ్ చేయాలి. రాష్ట్ర ప్రజలకు బీజేపీ పార్టీక్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ నాయకులు జిల్లనాయకులు గుండగానీ రాములు గౌడ్ పాల్గొన్నారు.

## వేధింపులు తాళలేక యువకుడు ఆత్మహత్య..!

**పెన్ పహాడ్,ఏప్రిల్ 18,మన సాక్షి:**



వేధింపులు తాళ్లలేక చెట్టుకు ఉరి వేసుకొని మృతి చెందిన సంఘటన శనివారం వెలుగులోకి వచ్చింది పెన్ పహాడ్ ఎస్ ఐ కస్తాల గోపికృష్ణ తెలిపిన వివరాల ప్రకారం గరిడేపల్లి మండలం పొనుగోడు గ్రామానికి చెందిన షేక్ హుస్సేన్ వ:35సం.లు అను అతను గత 5 సంలుగా హైద్రాబాద్ లోని శ్రీనివాస్ సిమెంట్ ,ఐరన్ షాపు నందు సూపర్ వైజర్ గా పని చేస్తున్నాడు, అక్కడ ఆర్థిక లావాదేవీలు విషయంలో అట్టి షాపు యజమాని సుందరి కోటేశ్వర్ రావు మరియు హాజీ పటేల్ ల వేదింపులు తాళలేక తన ఇంటిలో చెప్పుకొని తీవ్ర మనస్తాపానికి శుక్రవారం ఉదయం 05.00 గంటలకు తన ఇంటినుండి హైద్రాబాద్ కు వెళ్తున్నాను అని చెప్పి తన ఇంటిలో నుండి బయలుదేరి అనంతారం అడ్డ రోడ్డు , పెన్ పహాడ్ గ్రామం వద్ద షేక్ యాకూబ్ యొక్క భూమిలో ఉన్న వేప చెట్టుకు ప్లాస్టిక్ బస్తా తాడుతో ఉరి వేసుకొని మరణించినాడు అని తెలిపినారు మృతుడి అన్న అయిన షేక్ లతీఫ్ పాషా ఫిర్యాదు మేరకు , ఎస్ఐ గోపి కృష్ణ కేసునమోదు పరచి పరిశోదన చేయనైనది

## ప్రజల దాహం తీర్చేందుకు బోరింగ్ మరమ్మతులు

**గరిడేపల్లి,ఏప్రిల్ 18,మన సాక్షి:**



గరిడేపల్లి మండల పరిధిలోని వెలిదండ గ్రామంలో 5వ వార్డులో తాగునీటి సమస్య పరిష్కారానికి చర్యలు చేపట్టారు. పెండెం లింగయ్య ఇంటి సమీపంలో ఉన్న బోరింగ్ కొంతకాలంగా పనిచేయకపోవడంతో, సర్పంచ్ చెన్నగాని సాంబయ్య వెంటనే స్పందించి మరమ్మతులు చేయించారు. ఈ కార్యక్రమంలో 5వ వార్డు సభ్యుడు గండు యల్లయ్య, పాల్గొని పనులను పర్యవేక్షించారు. బోరింగ్ మరమ్మతులతో స్థానికులకు తాగునీటి ఇబ్బందులు తొలగినట్లు గ్రామస్తులు తెలిపారు.

## ఉపాధి హామీ పనులు తనిఖీ

**తుర్కపల్లి,ఏప్రిల్ 18,మన సాక్షి:**



తుర్కపల్లి మండల కేంద్రంలో ఉపాధి హామీ పథకంలో చేపడుతున్న పనులను జిల్లా అధికారి డి ఆర్ డి ఓ నాగిరెడ్డి శనివారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 307 రూపాయలు వచ్చే విధంగా తమకు కేటాయించిన కొలతల ప్రకారం తొందరగా పని పూర్తి చేసుకోవాలన్నారు. ఎండలు విపరీతంగా పెరుగుతున్నందున కూలీలు ఉదయం ఏడు గంటల వరకు పని ప్రదేశానికి చేరుకొని, 11 గంటల వరకు తిరిగి వెళ్లేలా చూడాలని అధికారులను ఆదేశించారు. అనంతరం పని ప్రదేశంలో నిర్వహిస్తున్న మంచినీరు, ఫాస్ట్ ఆడ్ కిట్ ను పరిశీలించారు. అనంతరం కూలీలతో మాట్లాడుతూ మూడు నెలల రేషన్ బియ్యం తీసుకున్నారా లేదా అని అడిగి తెలుసుకున్నారు అదే విధంగా ప్రభుత్వం అందిస్తున్న సన్న బియ్యాన్ని తింటున్నారా లేదా అని అడిగారు కూలీలు మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న సన్నబియ్యాన్ని మేము ఉపయోగించుకుంటున్నామని బియ్యం చాలా బాగున్నాయి అని డి ఆర్ డి ఓ కు తెలిపారు. అలాగే ప్రతినెలా పెన్షన్ వస్తుందా అని అడిగి తెలుసుకున్నారు. ప్రతికూలి పి ఎం జె బి వై ఇన్సూరెన్స్ చేయించుకోవాలని కూలీలకు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో గీతారెడ్డి పంచాయతీ కార్యదర్శి శైలజ ఉపాధి కూలీలు పాల్గొన్నారు.

## కత్రం చారిటబుల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో కబడ్డీ లీగ్ పోటీలు

**అనంతగిరి,ఏప్రిల్ 18,మన సాక్షి:**



కత్రం చారిటబుల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కత్రం కబడ్డీ లీగ్ మండల స్థాయి పోటీలు ఘనంగా కొనసాగుతున్నాయి. తొలివిడత పోటీల్లో అనంతగిరి మండల విజేతగా గోల్ తండా నిలిచింది. ఖానాపురం గ్రామంలో నిర్వహించిన అనంతగిరి మండల పోటీల్లో ఖానాపురం, గోల్ తండా గ్రామాల మధ్య ఫైనల్ మ్యాచ్ జరగ్గా గోల్ తండా గ్రామం విజేతగా నిలిచింది. విజేతలకు బహుమతులు అందించారు. అలాగే అనంతగిరి మండలంలో జరిగిన పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన క్రీడాకారులను కోదాడ నియోజకవర్గ స్థాయి పోటీలకు ఎంపిక చేశారు. ఇక ఈ నెల 20, 21 తేదీల్లో నడిగూడెం, మోతే మండలాల పోటీలు నిర్వహిస్తారు. అలాగే 24, 25 తేదీల్లో మునగాల, చిలుకూరు మండలాలలోపోటీలు నిర్వహిస్తారు. అలాగే కోదాడ లో పోటీలు 27వ తేదీల్లో నిర్వహిస్తారు. మండల స్థాయి పోటీలు ముగిసిన తరువాత ఆయా మండలాల నుంచి ఎంపిక చేసిన 14 జట్లతో మే 4, 5 తేదీల్లో కోదాడలో నియోజకవర్గ స్థాయి పోటీలు నిర్వహిస్తారు. ఇట్టి కార్యక్రమంలో కత్రం చారిటబుల్ ఫౌండేషన్ కన్వీనర్ ముడియాల సత్యనారాయణ రెడ్డి ,కానాపురం గ్రామ సర్పంచ్ లాజర్, వైస్ సర్పంచ్ జగ్గయ్య,కాంగ్రెస్ నాయకులు రఘు, టిడిపి అనంతగిరి మండల పార్టీ అధ్యక్షులు చాపల శ్రీను సుంకరి పుల్లారావు, కబడ్డీ కోచ్ వీనేపల్లి శ్రీనివాసరావు,క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు

## ప్రాణదాతలైన 108 సిబ్బంది.. ఇంటి వద్దే గర్భిణికి సురక్షిత ప్రసవం..!

**గుర్రంపోడు, ఏప్రిల్ 18,మన సాక్షి :**



అత్యవసర వేళ అంబులెన్స్ సిబ్బంది దైవదూతల్లా మారి ఓ గర్భిణికి పునర్జన్మ ప్రసాదించారు. ఆసుపత్రికి తరలించే లోపే పురిటి నొప్పులు తీవ్రమవ్వడంతో, ఏమాత్రం తడబడకుండా ఇంటి వద్దే సురక్షిత ప్రసవం చేశారు. తల్లి, బిడ్డ ప్రాణాలను కాపాడి తమ కర్తవ్య నిష్టను చాటుకున్నారు. గుర్రంపోడు మండలం,కొప్పోల్ గ్రామానికి చెందిన ఎదుళ్ల రూప(24)కు శనివారం పురిటి నొప్పులు రావడంతో కుటుంబ సభ్యులు ఆందోళన చెందారు. సమాచారం అందిన వెంటనే 108 పైలట్ శివాజి, ఈఎంటి గిరి నిమిషాల వ్యవధిలో బాధితురాలి ఇంటికి చేరుకున్నారు. ఆమె పరిస్థితిని గమనించిన సిబ్బంది, ఆసుపత్రికి తరలించే సమయం లేదని గుర్తించి అక్కడే ప్రసవం చేయాలని నిర్ణయించుకున్నారు. ఎమర్జెన్సీ ఫిజీషియన్ డాక్టర్ మనీష్ ఫోన్ ద్వారా అందించిన సూచనలను పాటిస్తూ ఈఎంటి గిరి చాకచక్యంగా డెలివరీ నిర్వహించారు. రూప మగ శిశువుకు జన్మనిచ్చింది. ప్రసవం తర్వాత తల్లీబిడ్డలకు ప్రాథమిక చికిత్స అందించి, ఆక్సిజన్ సదుపాయంతో సురక్షితంగా నల్లగొండ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. సమయానికి 108 సిబ్బంది స్పందించకపోయి ఉంటే పరిస్థితి విషమంగా ఉండేదని కుటుంబ సభ్యులు కన్నీటి పర్యంతమయ్యారు. ప్రాణదాతలుగా నిలిచిన గిరి, శివాజిలను గ్రామస్తులు, వైద్య సిబ్బంది ప్రత్యేకంగా అభినందించారు.

## 15 సం"లోపు బాలికలకు హెచ్ పి వి వ్యాక్సిన్ ఇవ్వాలి

**గరిడేపల్లి,ఏప్రిల్ 18,మన సాక్షి:**



జిల్లావ్యాధి నిరోధకగీటీకాల అధికారి డాక్టర్ కోటిరత్నం గరిడేపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ను సందర్శించారు. డి ఐ ఓ మేడం మాట్లాడుతూ 14 సంవత్సరములు నిండిన వారు 15 సంవత్సరాల లోపు వారు బాలికలు హెచ్ పి వి వ్యాక్సిన్ తీసుకోవాలని కోరారు. ఈ వ్యాక్సిన్ వలన గర్భాశయ క్యాన్సర్ రాకుండా, కాపాడుతుందన్నారు ఈ వ్యాక్సిన్ వలన ఎలాంటి సైడ్ ఎఫెక్ట్స్ ఉండవని తెలిపారు పుట్టిన ప్రతి బిడ్డకు వ్యాధి నిరోధక టీకాలు 100 శాతం అందించాలని ఆదేశించారు. హెచ్ పి వి వ్యాక్సిన్ సోమవారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం గరిడేపల్లి యందుఉదయం తొమ్మిది 30 నిమిషాలకు వ్యాక్సిన్ వేయించుకునేవారు వారి యొక్క తల్లిదండ్రులను తీసుకొని రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ నరేష్, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ తీగల నరసింహ, స్టాఫ్ నర్స్ యశోద, ఎల్టి సురేష్,రేణుక, తదితరులు పాల్గొన్నారు

## ఎంపీడీవోకి పంచాయతీ కార్మికులు వినతి



**గరిడేపల్లి,ఏప్రిల్ 18,మన సాక్షి:**

గరిడేపల్లి పరిధిలోని గ్రామ పంచాయతీ కార్మికులు ఎంపీడీవో కి వినతి పత్రం పంచాయతీ కార్మికులు అందీయటం జరిగింది, ఎండలు 45 డిగ్రీల నుండి 50 డిగ్రీల వరకు ఉండటం వలన జిపి కార్మికుల ఆరోగ్య పరిస్థితులు దెబ్బ తినే విధంగా ఉన్నాయని సిఐటి జిల్లా నాయకులు అన్నారు. తండాలను దృష్టిలో ఉంచుకొని ఒక పూట పనులు చేయించాలని కోరారు ఎండలు ఎక్కువగా ఉండటం మూలాన విరోచనాలు వాంతులు అయ్యే అవకాశాలు ఉన్నాయని వీటిని దృష్టిలో పెట్టుకొని జిపి కార్మికులకు ఒక పూట పనులు చేయించారని పెండింగ్లో ఉన జీతాలు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు ఇక ఆరు ఏడు గ్రామపంచాయతీలో నాలుగు ఐదు నెలల వేతనాలు పెండింగ్లో ఉన్నాయని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సంఘ అధ్యక్షులు కొండ సైదులు బొంత వెంకట్ రెడ్డి ధరావత్ సత్య సుధీర్ రెడ్డి నర్సిరెడ్డి కొత్త నరేష్ ఎం సైదులు పాల్గొన్నారు.

## బాల్య వివాహాల నిర్మూలనలో భాగస్వాములు కావాలి

**పెన్ పహాడ్, ఏప్రిల్ 18,మన సాక్షి:**



బాల్య వివాహాల నిర్మూలనలో ప్రతి ఒక్కరం భాగస్వాముల మాదామని యాక్షన్ ఫర్ ఇంటిగ్రేటెడ్ డెవలప్మెంట్ (ఎయిడ్) సంస్థ జిల్లా బాధ్యులు వగ్గు సోమన్న అన్నారు. శనివారం మండల కేంద్రంలోని శ్రీ శంభు లింగేశ్వర స్వామి దేవాలయంలో ఎయిడ్ సంస్థ అక్షయ తృతీయ కార్యక్రమంలో భాగంగా బాల్యవివాహాల నిరోధక చట్టం 2006 పై ఆలయ అర్చకులు, భక్తులకు అవగాహన కల్పించి బాల్య వివాహాలను నిర్మూలిద్దాం... బాలికల హక్కులను కాపాడుదామని ఆయన ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా సోమన్న మాట్లాడుతూ చట్టం ప్రకారం అమ్మాయికి 18 సంవత్సరాలు, అమ్మాయికి 21 సంవత్సరాలు నిండకుండా వివాహాలు జరిపినా, ప్రోత్సహించినా రెండు సంవత్సరాల జైలు శిక్ష, లక్ష రూపాయల జరిమానా విధిస్తారని తెలిపారు. బాల్యవివాహాలు జరుగుతున్నాయని తెలిసిన వెంటనే చైల్డ్ హెల్ప్ లైన్ నెంబర్ 1098 కు సమాచారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఇరువంటి మురళీకృష్ణ శర్మ, విజయ్ కృష్ణ శర్మ, రమేష్ శర్మ, ఇళయరాజ శర్మ, శివరామ శర్మ, సురేష్ శర్మ, వంశీధర్ శర్మ, శరత్ సాయి, ఇందిర భక్తులు రంగినేని మోహన్ రావు, రంగినేనిలక్ష్మీకాంతరావు, శాంతమ్మ, మురళి, రాము తదితరులు పాల్గొన్నారు.

Edited, Printed, Published and Owned by MALLE NAGI REDDY Printed at LAXMI PUBLICATIONS H.No. 28-891/9, Journalist Colony, Chinthapally X Road, Miryalagda, Dist: Nalgonda-508207, Telangana.and Published at H.no.. 28 - 891/9, Chinthapally Bypass X Road, Miryalagda, Dist: Nalgonda-508207, Telangana."Editor: MALLE NAGI REDDY. RNI NO. TELTEL/2022/83470. Cell: 9666924232. gmail Id: manasakshi.in@gmail.com.

# విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను సాధించాలి



**గోదావరిఖనీ,ఏప్రిల్ 18,మన సాక్షి:**

విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత లక్ష్యాలను సాధించాలని రామగుండం శఎమ్మెల్యే ఎం.ఎస్. రాజ్ ఠాకూర్ అన్నారు. ఈ మేరకు శనివారం స్థానిక ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఇంటర్ వార్షిక పరీక్షలో అత్యధిక మార్కులు సాధించిన ప్రభుత్వ జూనియర్ కళాశాల కో-ఎడ్యుకేషన్ విద్యాసంస్థల విద్యార్థులను, పాఠశాల సిబ్బందిని అభినందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ విద్యా రంగంలో నాణ్యత పెంపుతో పాటు విద్యార్థులకు మెరుగైన సదుపాయాలు కల్పించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని పేర్కొన్నారు. ప్రభుత్వ విద్యాసంస్థల్లో కార్పొరేట్ స్థాయి సౌకర్యాలు కల్పిస్తున్నామని పేర్కొన్నారు. విద్యార్థుల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని పౌష్టికాహార బ్రేక్‌ఫాస్ట్ పథకాన్ని అమలు చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఉపాధ్యాయులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కృష్ణవేణి విద్యాసంస్థలకు జాతీయ స్థాయి ప్రథమ అవార్డు

**గోదావరిఖని,ఏప్రిల్ 18,మన సాక్షి:**




రామగుండం పారిశ్రామిక ప్రాంతానికి చెందిన కృష్ణవేణి విద్యాసంస్థలు జాతీయ స్థాయిలో గుర్తింపు దక్కింది. లీడ్ ఎక్సలెన్సీ ఇండియా సంస్థ నిర్వహించిన జాతీయ శిక్ష అవార్డుల్లో కృష్ణవేణి విద్యాసంస్థలు ప్రథమ స్థానాన్ని సాధించింది. విద్యార్థుల విద్యా ప్రమాణాలు, ఉపాధ్యాయుల బోధన నైపుణ్యాలపై నిర్వహించిన సమగ్ర సర్వేలో కృష్ణవేణి విద్యాసంస్థల విద్యార్థులు, ఉపాధ్యాయులు కనబరిచిన ప్రతిభను గుర్తించి జాతీయ స్థాయిలో మొదటి స్థానానికి ఎంపిక చేశారు. ఈ సందర్భంగా హైదరాబాదులో జరిగిన కార్యక్రమంలో కృష్ణవేణి విద్యాసంస్థల చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, డైరెక్టర్ మంజుల శ్రీనివాస్ రెడ్డి, ప్రిన్సిపాల్ రామకృష్ణ, రాజిరెడ్డి, సత్యనారాయణ, శైలజ లకు జాతీయ లీడ్ గ్రూప్ సీఈవో సుమిత్ మెహతా, సౌత్ జోన్ ఇంచార్జ్ శ్రీకాంత్ వర్మ చేతుల మీదుగా అవార్డులు అందజేశారు. పాఠశాల చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ విజయానికి ఉపాధ్యాయుల కృషి, విద్యార్థుల ప్రతిభ, తల్లిదండ్రుల సహకారంతో విజయాన్ని సాధించామని తెలిపారు. భవిష్యత్తులో మరింత ఉత్సాహంతో ఉన్నత లక్ష్యాలను సాధించడానికి కృషి చేస్తామన్నారు.

# ఉపాధి కూలీల సంఖ్య పెంచాలి

**కంగ్టి, ఏప్రిల్ 18,మన సాక్షి :**



ఉపాధి హామీ పథకంలో కూలీల సంఖ్య పెంచాలని జిల్లా అడిషనల్ డిఆర్డిఓ బాలరాజు పేర్కొన్నారు. శనివారం మండల కేంద్రమైన కంగ్టి ఐకెపి కార్యాలయంలో కార్యదర్శులు,ఫీల్డ్ అసిస్టెంట్ లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. అనంతరం మాట్లాడుతూ ప్రతి రోజూ కూలీలు ఎక్కువ శాతం హాజరయ్యేలా కూలీల సంఖ్యను పెంచాలని సూచించారు. సాంకేతిక ఈ సమస్యలన్నింటికీ పరిష్కారం చూపెట్టారు. సోమవారం నుంచి ప్రతి గ్రామంలో కనీసం వందమంది పులులు పనిచేయాలని ఆదేశించారు. ప్రతి గ్రామ నర్సరీలో మొక్కలు పెరిగేలా చూడాలి నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ సత్తయ్య, ఏపీఓ బస్వరాజ్, ఎంపిఓ లక్ష్మణ్, టెక్నికల్ అసిస్టెంట్స్ గణపతి, పంచాయతీ కార్యదర్శిలు, ఫీల్డ్ అసిస్టెంట్లు, ఉపాధి హామీ సిబ్బంది ఉన్నారు.

# బచ్పన్,అకాడమి హెల్త్ పబ్లిక్ స్కూల్లో ఎర్త్ డే వేడుకలు



**శేరిలింగంపల్లి,ఏప్రిల్ 18,మన సాక్షి:**

ఎర్త్ డే సందర్భంగా చందా నగర్‌లోని బచ్పన్,అకడమిక్ హైట్స్ పబ్లిక్ స్కూల్‌లో 'నేచర్స్ స్టైల్ షో' పేరుతో ఫ్యాన్సీ డ్రెస్ పోటీలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా స్కూల్ డైరెక్టర్ సిహెచ్. శ్రీనివాస రావు హాజరై ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో చిన్నారులు ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. తల్లిదండ్రుల సహకారంతో ప్రకృతి నుండి స్ఫూర్తి పొందిన వినూత్న వేషధారణల్లో విద్యార్థులు ర్యాంప్‌పై నడుస్తూ అందరినీ ఆకట్టుకున్నారు. చెట్లు, పక్షులు, జంతువులు, నీటి సంరక్షణ, పర్యావరణ పరిరక్షణ వంటి అంశాలను ప్రతిబింబించేలా వారి దుస్తులు రూపుదిద్దుకోవడం విశేషం. ప్రతి విద్యార్థి తన వేషధారణ ద్వారా ఒక స్పష్టమైన సందేశాన్ని అందిస్తూ ప్రేక్షకుల ప్రశంసలు అందుకున్నాడు. ఈ సందర్భంగా డైరెక్టర్ సిహెచ్ శ్రీనివాస్ మాట్లాడుతూ, ప్రకృతిని కాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని, చిన్నప్పటి నుంచే పిల్లల్లో పర్యావరణంపై అవగాహన పెంపొందించడం చాలా అవసరమని పేర్కొన్నారు. ఇలాంటి కార్యక్రమాలు పిల్లల్లో సృజనాత్మకతను పెంపొందించడమే కాకుండా సమాజానికి ఉపయోగపడే విలువలను కూడా నేర్పుతాయని తెలిపారు. పోటీల్లో పాల్గొన్న విద్యార్థులకు ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు ప్రోత్సాహం అందించగా, ఉత్తమ ప్రదర్శన కనబరిచిన వారికి బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపాల్ రీటా దాస్, టీచర్స్ విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత

**ఆమనగల్లు,ఏప్రిల్ 18,మన సాక్షి:**

లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ సేవా వారోత్సవాల్లో భాగంగా ఏప్రిల్ 18 నుండి 26 వరకు పర్యావరణ వారోత్సవాలు నిర్వహిస్తున్నారు. ఇందులో మొదటి రోజైన శనివారం నాడు గ్రీన్ ప్లేడ్జ్ చేయించారు. ఈ సందర్భంగా జిల్లా గవర్నర్ డాక్టర్ జి మహేంద్ర కుమార్ రెడ్డి మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత అని పర్యావరణం అంటే కేవలం చెట్లు పెంచడం మాత్రమే కాదని వ్యర్థాల నిర్వహణ ప్లాస్టిక్ వాడకం ఈ వేస్ట్ కలెక్షన్ వన్యప్రాణి సంరక్షణ, రైతులకు పర్యావరణం పై అవగాహన కల్పించడం పాఠశాలల్లో విద్యాలయాల్లో విద్యార్థులకు అవగాహన కల్పించడం లాంటి కార్యక్రమాలన్నీ ఈ వారోత్సవాల్లో నిర్వహిస్తామని ప్రతి ఒక్క పౌరుడు పర్యావరణాన్ని పరిరక్షించేలా తగు చర్యలు తీసుకుంటూ తన పరిసరాల్లో వేస్ట్ మేనేజ్మెంట్ మరియు నీటి సంరక్షణ పద్ధతులు తప్పకుండా నిర్వహించాలని చెప్పారు. ఇంకా వారు మాట్లాడుతూ ఆర్ఆర్ఆర్ అనే సూత్రాన్ని ప్రతి ఒక్కరూ పాటించాలని అంటే రెడ్యూస్ రీయూస్



రీసైకిల్ అనే మంత్రాన్ని సర్వదా దృష్టిలో ఉంచుకుంటే పర్యావరణాన్ని చాలావరకు సంరక్షించినట్లేనని చెప్పారు. ఈ వారోత్సవాల్లో ప్రతి క్లబ్ ప్రతిరోజు ఇంటర్నేషనల్ నుండి సూచించినట్లుగా ఆయా కార్యక్రమాలను తప్పకుండా చేపట్టాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా మాజీ గవర్నర్ జి చెన్నై కిషన్ రెడ్డి, ఆమనగల్లు క్లబ్ అధ్యక్షుడు గోవర్ధన్ రెడ్డి, కార్యదర్శి గంప శ్రీను కోశాధికారి జి శ్రీనివాస్ రెడ్డి, కడ్తాల్ లైన్స్ సభ్యులతో పాటు క్లబ్ పిఆర్ఓ ఎండి.పాషా తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరూ జనగణనలో నమోదు చేసుకోవాలి

**గోదావరిఖని ఏప్రిల్ 18,మన సాక్షి:**

రామగుండంలో నివాసం ఉంటున్న ప్రతి ఒక్కరూ ఇక్కడే జన గణన లో నమోదు చేసుకోవాలని అదనపు కలెక్టర్ ( స్థానిక సంస్థలు ) , రామగుండం నగర పాలక సంస్థ కమిషనర్ జె. అరుణ శ్రీ కోరారు. జన గణన లో పాల్గొంటున్న ఎన్యూమరేటర్లు,సూపర్ వైజర్లకు శనివారం ఎన్ టి పి సి లోని కాకతీయ కళ్యాణ మండపం లో శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ సంధర్భంగా ఆమె మాట్లాడుతూ స్వస్థలం ఏదైనప్పటికీ స్థానికంగా నివాసం ఉండేవారందరూ జనాభా లెక్కల్లో వివరాలు ఇవ్వాలని కోరారు. అద్దె గృహం , స్వంత గృహంతో సంబంధం లేకుండా జనాభా లెక్కల్లో తప్పనిసరిగా ఇక్కడే నమోదు చేసుకోవాలని కోరారు. ఈ దఫా జనాభా



లెక్కల్లో సెల్ఫ్ ఎన్యూమరేషన్ అంటే ఎవరి వివరాలు వారే ఆన్ లైన్ లో నమోదు చేసుకునే అవకాశం కల్పించారని అన్నారు. తద్వారా సమయం కలిసిరావడంతో పాటు పొరపాట్లకు తావు ఉండదని అన్నారు. ఏప్రిల్ 26 నుండి మే 10 వరకు సెల్ఫ్ ఎన్యూమరేషన్ చేసుకోవడానికి అవకాశం ఉందని అన్నారు. ఎన్యూమరేటర్లు,సూపర్ వైజర్లు సెల్ఫ్ ఎన్యూమరేషన్ చేసుకోవడంతో పాటు ఇతరులకు ఈ విషయంలో అవగాహన కల్పించాలని అన్నారు. ఈ సమావేశంలో రామగుండం నగర పాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ నాయిని వెంకట స్వామి, అసిస్టెంట్ కమిషనర్ వెంకటేశ్వర్లు , అసిస్టెంట్ సిటీ ప్లానర్ శ్రీ హరి , టి పి ఎస్ నవీన్ , సూపరింటెండెంట్ పబ్బాల శ్రీనివాస్ పాల్గొన్నారు.

# సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియాలో వీడ్కోలు

**మేడ్చల్, ఏప్రిల్ 18,మన సాక్షి :**



మేడ్చల్ జిల్లా మూడుచింతలపల్లి మున్సిపల్ పరిధిలోని సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా శాఖలో మేనేజర్ రవి బదిలీ సందర్భంగా వీడ్కోలు సన్మాన కార్యక్రమం యువ నాయకుడు సదా శివ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. రెండు సంవత్సరాల పాటు ఖాతాదారులకు సేవలు అందించిన రవిని శాలువాలతో సత్కరించి, ఆయన సేవలను ప్రశంసించారు. అంతే కాకుండా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన సరణ్య జయరాజ్‌కు పుష్పగుచ్ఛాలు అందించి ఆత్మీయంగా స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్ గోవర్ధన్, క్యాషియర్ గోపాల్ దాస్, గోల్డ్ అప్రైసర్ దాసోజు కృష్ణ చారి, జాము నందిని, ఎల్లం గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# సెట్విన్ శిక్షణ కేంద్రాల బలోపేతమే లక్ష్యం

**జహీరాబాద్,ఏప్రిల్ 18,మన సాక్షి:**



రాష్ట్ర ప్రభుత్వరంగ సంస్థ సెట్విన్ శిక్షణ కేంద్రాల కో-ఆర్డినేటర్లతో శనివారం కీలక సమీక్షా సమావేశం నిర్వహించారు. సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ ఎం. ఉపేందర్ రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి సెట్విన్ కార్పొరేషన్ చైర్మన్ ఎన్. గిరిధర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. శిక్షణ కేంద్రాల ప్రస్తుత పనితీరును సమీక్షించిన చైర్మన్, భవిష్యత్తులో చేపట్టబోయే నూతన కోర్సులు, కార్యక్రమాలపై అధికారులకు దిశానిర్దేశం చేశారు. నిరుద్యోగ యువతకు నాణ్యమైన శిక్షణ అందించి, వారిని స్వయం ఉపాధి దిశగా ప్రోత్సహించడమే లక్ష్యంగా పనిచేయాలని ఆయన సూచించారు. ఈ సమావేశంలో ప్రత్యేక అతిథిగా పాల్గొన్న డిజిటల్ ఎంప్లాయిమెంట్ ఎక్స్ఛేంజ్ ఆఫ్ తెలంగాణ డైరెక్టర్ జె. రాజేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ, అభ్యర్థులకు ఉద్యోగ అవకాశాలను చేరవేయడంలో డిజిటల్ ప్లాట్‌ఫారమ్ ఏ విధంగా ఉపయోగపడుతుందో వివరించారు. ఈ సమావేశంలో సెట్విన్ అధికారులు అకౌంట్స్ ఆఫీసర్ సురేష్ బాబు, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ జగన్నాథన్, ట్రైనింగ్ ఇంచార్జ్ ఎం. నవీన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# శంకు చక్ర తిరునామాలతో ఆనంద్ బాగ్ వెంకన్న దర్శనం

**మేడ్చల్ మల్కాజిగిరి,ఏప్రిల్ 18, మన సాక్షి:**



శంకు, చక్ర, తిరునామాలతో ఆనంద్ బాగ్ వెంకన్న దర్శనం. దేవాదాయ ధర్మాదాయశాఖ ఆధ్వర్యంలోని ఆనంద్ బాగ్ శ్రీ లక్ష్మి వేంకటేశ్వరునికి శనివారం సందర్భంగా శంకు,చక్ర, తిరునామాలతో పాటు తులసి, మామిడి, అరటి పండ్లతో అద్భుతంగా అలంకరించిన ఆలయ ప్రధాన అర్చకులు ముడుంబై వెంకట రమణ చార్యులు. ఈ అపురూప అలంకరణలో శ్రీవారిని దర్శించుకోవడానికి పెద్దఎత్తున భక్తులు ఆలయానికి తరలివచ్చారు. వారికి ఎలాంటి ఇబ్బంది కలగకుండా ఏర్పాట్లను పరిశీలించిన ఆలయ ఈఓ ఏబి రవీందర్ రెడ్డి. ఉపాలయంలో వేంచేసి ఉన్న సంకట విమోచన ఆంజనేయ స్వామివారికి ఆకు, సింధూర పూజ, వడమాల సేవ తదితర కార్యక్రమాలు నిర్వహించిన ఆలయ అర్చకులు తులసి వెంకట రమణ చార్యులు. ఈ కార్యక్రమంలో ఆలయ క్లర్క్ సంద్ర సుధాకర్, శ్రీవారి సేవ భక్తబృందం, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# నేడు అదర్శ్ నగర్ కాలనీలో నగర సంకీర్తన

**జహీరాబాద్,ఏప్రిల్ 18,మన సాక్షి**

జహీరాబాద్ హరేకృష్ణ మూమెంట్ ఆధ్వర్యంలో ఈ నెల 19న ఆదివారం ఉదయం 6 గంటలకు పట్టణంలోని అదర్శ్ నగర్ కాలనీలోని ఉద్యాన వనంలో 203వ నగర సంకీర్తన కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఆ సంస్థ బాధ్యులు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. హరేకృష్ణ మహామంత్ర జపం, ప్రభుపాదుల ప్రార్థన, కీర్తనలతో శోభాయమనంగా కొనసాగనుందని తెలిపారు. తదనంతరం గోల్డెన్ టెంపుల్ హైదరాబాద్ బాధ్యుల ద్వారా సత్సంగ ప్రవచనం, నరసింహ ఆరతి, ప్రసాద వితరణ ఉంటుందని వివరించారు. అదే విధంగా జహీరాబాద్ మండలం హుగ్గెల్లి గ్రామంలోనూ ఆ గ్రామ హరేకృష్ణ మూమెంట్ ఆధ్వర్యంలో ఆదివారం ఉదయం 7గంటలకు 168వ పల్లె సంకీర్తన జరుగుతుందని పేర్కొన్నారు. గ్రామంలోని ఆంజనేయ స్వామి మందిరం నుండి గ్రామమంతా తిరుగుతూ శోభాయాత్ర నిర్వహించడం జరుగుతుందని వివరించారు.

# ఉపాధ్యాయుని సేవలు చిరస్మరణీయం



**శేరిలింగంపల్లి, ఏప్రిల్ 18,మన సాక్షి:**

శేరిలింగంపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులు పట్లోళ్ళ బలవంత్ రెడ్డి పదవీ విరమణ అభినందన సభ శనివారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ ముఖ్య అతిథిగా విచ్చేసి, సరస్వతి దేవి పూజ అనంతరం జ్యోతి ప్రజ్వలన చేసి సభను ప్రారంభించారు.?ఈ సందర్భంగా బలవంత్ రెడ్డిని కార్పొరేటర్ ఘనంగా సన్మానించి మాట్లాడుతూ. విద్యారంగంలో ఆయన అందించిన సేవలు ప్రశంసనీయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ భట్టాపురం మోహన్ రెడ్డి, ప్రధానోపాధ్యాయులు సుభాష్ చంద్ర రెడ్డి, పి.ఆర్.టి.యు జిల్లా అధ్యక్షులు సామల మహేందర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి కృష్ణారెడ్డి, ఎస్.ఎల్.వి.డి.సి ప్రెసిడెంట్ గడ్డం రవియాదవ్, ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# అబ్బి గంగారాంకు రూ:5 లక్షల ఎల్వోసి అందజేత



**ఆర్మూర్,ఏప్రిల్ 18,మన సాక్షి:**

నందిపేట్ మండలంలోని వన్నెల్ (కే) గ్రామ వాస్తవ్యులు మాజీ సర్పంచ్,బీజేపి సీనియర్ నాయకుడు అబ్బి గంగారాం ఇటీవల అనారోగ్యంతో కోలుకోలేని పరిస్థితులో హైదరాబాద్ లోని బసవతారకం,యశోద హాస్పిటల్లో చికిత్స పొందారు. చికిత్స నిమిత్తం ప్రభుత్వం నుండి ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి ప్రత్యేకంగా శ్రద్ధ తీసుకొని 5 లక్షలు మంజూరు చేయించి అట్టి చెక్కును బాధిత కుటుంబ సభ్యులకు వారి స్వగృహములో అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి మాట్లాడుతూ అబ్బి గంగారాం చాలా తెలివైన వాడని, ప్రజల కొరకు గ్రామ అభివృద్ధి కొరకు సర్పంచ్ గా ఎనలేని సేవలు అందించాడని తనకు పదవి ఉన్నా లేకపోయినా రాజకీయాల్లో డైనమిక్ లీడర్ అని అభినందించారు. మండల జిల్లా స్థాయిలో ఏ సమస్యకైనా తగిన పరిష్కారాన్ని చూపే నాయకాగ్రగణ్యుడని కొనియాడారు. ఇలాంటి లీడర్ పది కాలాలపాటు జీవించాలని ప్రజలకు సేవ చేయడానికి భగవంతుడు శక్తి ప్రసాదించాలని, ఆయన మీద ఉన్న అభిమానంతో నేను 5 లక్షలు సీ.ఎం ఫండ్ నుండి మంజూరు చేయించానని అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపి గ్రామ అధ్యక్షులు రాయికంటి భరత్ రెడ్డి,బీజేపి సీనియర్ నాయకులు నడ్పి నాగన్న, బద్దం నారాయణ, వాకిడి జీవన్ రెడ్డి,అబ్బి గంగారాం సతీమణి,కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.